వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
ఆదివారం 24, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి



16లో.. హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

# తస్మాత్ జాగ్రత్త!



**ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం అటకెక్కుతుంది..**

**ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ కరువు**

**నిరంతర తనిఖీలు లేక విచ్చలవిడిగా కల్తీలు**

**రోడ్లపైకి విడిచే రసాయనాల పాగతో ప్రజలకు అస్వస్థత**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: ఫాస్ట్‌ఫుడ్ భోజనం పొట్టకు చేటు..! పొగలు కక్కే చికెన్ ముక్కలు, పిజ్జాలు, బర్గర్లు నోరూరిస్తుంటే .. ఇంటి భోజనంతో సరిపెట్టుకోవడం ఎవరితరం.? అయితే ఇలాంటి ఫాస్ట్‌ఫుడ్‌తో ఆరోగ్యం కూడా అంతే ఫాస్ట్‌గా అటకెక్కుతుందని తస్మాత్ జాగ్రత్త అని వైద్యులు అంటున్నారు. ఉప్పు, పప్పు, పాలు, పిండి, చికెన్.. కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి. కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు చేస్తున్న కల్తీతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది.

## సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు



వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

వరంగల్ క్రైం, ప్రభాతవార్త : సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ సూచించారు. ఎవరైనా వ్యక్తులుగానీ, సంస్థలు గానీ ఎవరిపైనగానీ, సంస్థలు గానీ ఎవరిపైనగాని తప్పుడు ఆరోపణలకు

2లో..

## గ్రామాలకు ధీటుగా గిరిజన తండాల అభివృద్ధి



16లో..

**ఒక్కో తండాకు రూ.కోటితో అభివృద్ధి**

**కాంగ్రెస్ వచ్చేది లేదు... ఇచ్చేది లేదు..!**

**తండాబాటలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

దేవరుప్పుల, ప్రభాతవార్త : తెలంగాణకు ముందు తల్లడిల్లిన తండాలు అతరువాత గ్రామాలకు ధీటుగా తండాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండలంలో శనివారం మంత్రి దయాకర్‌రావు తండాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపనలు, సీసీరోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా కొన్ని బీటీరోడ్లకు మంత్రి శంకుస్థాపన

## ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష



కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్ఓస్,ఈఆర్ఓస్, ఏసీపీలు, ఎన్నికల విభాగ సిబ్బంది, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఎన్నికల నిర్వహణ కు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

# తస్మాత్ జాగ్రత్త!

(మొదటి పేజీ తరువాయి..)

నకిలీ, కల్తీ వస్తువులను నియ ంత్రించాల్సి న విభాగాలు బలంగా లేక కొంతమంది వ్యాపారులు యధేచ్ఛగా చేస్తున్న కల్తీల వలన ఎన్నో ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. ఆహార పదార్థాల కల్తీలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ లేకపోవడంతో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు పట్టణాలలోనే కాకుండా గ్రామాలలోకూడా విచ్చ లవిడిగా పుట్టుకొస్తున్నాయి. ముఖ్యంగా ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల యజమానుల నిర్వాకంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలకేంద్రంలో, ప్రధాన కూడళ్లలో, జనావాసాలు ఉండే ప్రదేశాలలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎల్ ఆకారంలో ఉండే ఒక పొగగొట్టాన్ని ప్రధాన రోడ్డువైపు మళ్ ్లించారు. ఫాస్ట్‌ఫుడ్‌లో వాడే వివిధ రకాలైన రసాయన పదార్థాలు, పానీయాలను ఒక పాత్రలో పోసి వేడి చేయడం ద్వారా వెలువడే దట్టమైన ఆవిరి పొగను రోడ్లపైకి వదలడం వలన చుట్టుపక్కల ఉండే ప్రజలకు శ్వాస అందక అస్వస్థతకు గురవుతున్నారని పలువురు ఫుడ్ పర్యవేక్షణ అధికారులపై ఆవేదన వ్య క్త ం చేస్తున్నారు. ఫుడ్ ఇన్‌స్పెకర్లు నిరంతరం తనిఖీలు నిర్వహించకపోతే కల్తీ ఫుడ్ తిని ప్రజలు అనారోగ్యానికి పాల్పడే పరిస్థితి దాపురిస్తుందని ప్రజలుమనోవేదన చెందుతున్నారు. తేలికగా జీర్ణమై శోషణ చెంది శక్తిని అందించే ఆరోగ్యకరమైన పౌష్టికాహారం, ఇంటిలో వంట అలాంటిదే... మేలు రకం వంట నూనెలు, తాజా కూరగాయలు, శుభ్రమైన వంటగదిలో వండిన వంటకాలు ఆరోగ్యకరమైనవి. కానీ హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో పరిస్తితి ఇందుకు విరుద్ధం. పదే పదే ఒకే నూనెలో వేయించడ ం, నిల్వ చేసిన కూరగాయలు, మాంసం వాడటం, కృత్రిమ రుచులు జోడించడం, ఫ్రాన్సెస్‌ఫుడ్ వాడకం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. అలాగే ఛీజ్, బటర్, మయోనీస్, కెచప్స్, సోయాసాస్, అజిసమోసోలాంటి రుచిని పెంచే పదార్థాలు వాడడం, చక్కెర ఎక్కువగా ఉండే శీతల పానీయాలను ఆహారానికి జత చేయడం ఫాస్ట్‌ఫుడ్‌లో భాగం. ఇవన్నీ ఆరోగ్యానికి, మరీ ముఖ్యంగా జీర్ధ వ్య వస్థకు చేటు చేసేవే. ఇలాంటి ఆహారంతో పలు రకాల జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. పొట్ట ఉబ్బరం, నొప్పి, విరోచనాలు, వాంతులు ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడని ్న సమస్యలు. అయితే ఇవన్నీ ఏదో ఒక సందర్భంలో ప్రతి ఒక్కరినీ వేధించేవే అయినా,..నిర్లక్ష్యం చేస్తే తిరిగి సరి దిద్దలేనిశాశ్వత సమస ్యగా మిగిలిపోయేప్రమాదం ఉంది. కాబట్టి జీర్ణ సంబంధ సమస్యలపై ఓ కన్నేసి ఉంచాలని వైద్యులు సూచిస్తున్నారు.

## సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

చేసిన అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సా ప్, పేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టా గ్రాం, యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాలను వేదుక చేసుకుని తప్పుడు పోస్టులు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. ఇందులో భాగంగా ఆరోపణలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేయడంతో పాటు సామాజిక మాద్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసేందుకుగాను వినియోగించిన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్లు, హార్డ్‌డిస్కు, సెల్ఫోన్లు ట్యాబ్లతోపాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాదీనం చేసుకోవడంతో పాటు సాక్ష్యాల సేకరణ, దర్యాప్తులో భాగంగా వీటిని ఫోరెన్సి క్ ల్యాబ్‌కు తరలించబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

## స్నేహయూత్ ఆధ్వర్యంలో అన్నదానం



పోచమ్మమైదాన్, సెప్టెంబర్23, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో 33వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట, స్నేహయూత్ ఆధ్వర్యంలో గణనాథుని ఉత్సవాల్లో భాగంగా 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ, సుధాకర్ దంపతులు, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, రవి దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ ప్రెసిడెంట్ మీరిపెల్లి వినయ్, డివిజన్ నాయకులు , భక్తులు పాల్గొన్నారు.

## రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 23 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. లక్ష్మీదేవిపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు పార్టీలు, రాజకీయ నాయకుల పట్ల ఉన్న గౌరవం అనేది పోయింది. దానికి కారణం ప్రజలు కాదు పార్టీలు, నాయకులే.. అధికారంలోకి రావడం కోసం చేతకాని వాగ్దానాలు చేయడం, అవి అమలు చేయకపోవడంతో ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నారు. గతంలో ఎవరైనా సరే రెబల్‌గా పోటీ చేసి గెలిచే వారు తప్ప పార్టీలు మారే వారు కాదు. ఇప్పుడు ఎవరిని గెలిపించినా ఏ పార్టీలో మారుతారోనన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ పాలన మరింత దిగజారిపోయింది. నాయకుల విలువలు, అనుభవాలకు సరైన గుర్తింపు లేదు. 2014లో సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మెజార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కానీ వారంతా టీఆర్ఎస్‌లోకి వచ్చేశారని అన్నారు. కేవలం హుజురాబాద్‌లో తనను ఓడించడానికి సీఎం కేసీఆర్ అధికార దుర్వినియోగం చేసిన విషయం అందరికీ తెలుసుని అన్నారు. ఆ డబ్బు మొత్తం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. విలువలు లేని రాజకీయాలు చేయడం తమకు రాదని, కేసీఆర్ పాలనలో ప్రజలకు మరింత అన్యాయం జరుగుతోందని చెప్పారు. పావలా కోడికి బారణా మసాలా తయారు చేస్తున్న కేసీఆర్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. తెలంగాణ ప్రజలందరూ ఒక విషయాన్ని గుర్తించుకోవాలని, హుజురాబాద్‌లో తనను ఏ విధంగానైతే కాపాడారో అదే సత్తాను రాష్ట్రమంతా చూపించాలని, బీఆర్ఎస్ అబ్యర్థులను ఓడించాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, బీఎంఎస్ నాయకులు మాధవ్ నాయక్, రుక్మారావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్, మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, నాళ్ల సుందర్, అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి ప్రభాకర్, ఏరియా అధ్యక్షుడు మొగిలిపాక రవి తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సే న ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## హై కోర్టు జడ్జీని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణానికి విచ్చేసిన హై కోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్‌ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకబృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రగతి, విద్యార్థుల పురోగతి గురించి చర్చించారు. విద్యార్థుల కెరీర్‌గౌడెన్స్‌పై అవగాహన కార్యక్రమంలో పాలుపంచుంటాన్నారు. కళాశాలకు బీ++ గ్రేడ్ ఎన్ఏఏసీలో సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డీ.భద్రయ్య, అధ్యాపక బృందం నరేందర్‌రెడ్డి, వీరన్న, కామేశ్వరరావు, శాంప్రసాద్‌లకు ధన్యవాదాలకు తెలిపారు.

## సింగరేణి మెయిన్ వర్కుషాపు తనిఖీ

కొత్తగూడెం, సెప్టెంబర్23, ప్రభాతవార్త

సింగరేణి కార్పొరేట్ పరిధిలో గల మెయిన్ వర్కుషాప్‌ను సింగరేణి ఇఅండ్ఎం డైరెక్టర్ డి.సత్యనారాయణ శనివారం తనిఖీ చేశారు. వర్కుషాపులో తయారు చేసే కన్వేయర్ రోలర్లు, రూఫ్‌సపోర్టు మెటీరియల్‌ల ఉత్పత్తి ప్రక్రియలను, చేపట్టే రక్షణ చర్యలను, లైటింగ్‌ను తనిఖీ చేశారు. ఉత్పత్తిని వేగవంతం చేయుటకు తీసుకోవాల్సి న చర్యల గురించి సంబంధిత అధికారులక సూచించారు. కన్వేయర్ రోలర్సు కోసం వినియోగించే విడిభాగాలను తనిఖీ చేసి వాటి మన్నిక విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి ఉపరితల, భూగర్భ గనుల ద్వారా ఉత్పత్తి చేసిన బొగ్గును రవాణా చేయుటకు ఉపయోగించు కన్వేయర్ బెల్టుల్లో 50 శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. 2021 లో రక్షణ సూత్రాలు పాటించడంలో ద్వితీయ బహుమతి వచ్చిందని, ఈ ఏడాది మొదటి బహుమతి పొందేందుకు కృషి చేయాలన్నారు. అక్టోబర్ 2నుంచి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛతా కార్యక్రమం ఉందని, పరిసరాలు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఅండ్ఎం జిఎం ఎన్.దామోదర్‌రావు, ట్రాన్సు పోర్టు జిఎం ఎస్. జగన్‌మోహన్‌రావు, స్ఓటు జిఎం కె.వి.రావు, డిజిఎం మెయిన్ వర్కుషాపు పి.రాజీవ్ కుమార్, ఎస్ఇ నరేష్‌బాబు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, అప్రెంటీస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పనుల్లో వేగం పెంచండి

### ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ పనులు పరిశీలించిన మేయర్ గుండు సుధారాణి



పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించడానికి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నూతన సమావేశ మందిర భవనం మొదటి అంతస్తులో రూ. 90 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించారు. భవనం ఫినిషింగ్ పనులు వెంటనే పూర్తి చేఆయలని సూచించారు. ఐసిసిలో దశల వారీగా అన్ని కంపోనెట్లు ఏర్పాటు చేయాలని, నూతనంగా నిర్మిస్తున్న బల్దియా పరిపాలన భవన పనులు మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తర్వగా చేపట్టాలన్నారు. మేయర్ వెంట ఎస్ఇ ప్రవీన్‌చంద్ర, ఇఇ రాజయ్య, సంజయ్ కుమార్ డిఇ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానాలు ప్రారంభించిన మేయర్ గుండు సుధారాణి



పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

నగరంలోని ఆర్.ఎన్‌టి రోడ్డులో ది.వరంగల్ బులియన్ జ్యూవెలరీ అండ్ డైమండ్‌నస మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, 14వ డివిజన్ పరిధి ఎనమాముల ప్రాంతంలోని ఎన్‌టిఆర్ నగర్‌లో యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకని మండపం వద్ద, బల్దియా పరదిధజ 29వ డివిజన్ గాంధీ విగ్రహం వెనుక వీధి, రామన్నపేట ఆదర్శయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నగర మేయర్ గుండు సుధారాణి మహా అన్నదానాలు ప్రారంభించారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి వార ఏర్పాటు చేసి అన్నదానాల వద్ద భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బులియన్ జ్యూవెలరీ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ అద్యక్షులు గుండు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోట హరీష్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు పడిశాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌బాబు, నాగజ్యోతిల చొరవతో

# మల్లంపల్లి కొత్త మండలం ఏర్పాటు

**సిఎం కేసిఆర్‌కు మంత్రి కేటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు జిలాల్లోని మల్లంపల్లిని మండలంగా ప్రకటించడం హర్షణీయమని, మండలం ఏర్పాటులో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మంత్రులు కేటిఆర్, తన్నీరు హరీష్ రావు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌ల కృషి ఉందని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మల్లంపల్లి మండలం ఏర్పాటు ప్రజలు తీరని ఆకాంక్షగా ఇన్ని రోజులు ఉందని, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల బాధను అర్థం చేసుకొని నాడు ములుగు జిల్లా ను నేడు మల్లంపల్లి మండలాన్ని ప్రకటించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేసిఆర్‌కు, మ ంత్రులు కేటిఆర్‌కు, దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్‌కు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావుకు, బడే నాగజ్యోతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికలకు అండగా ఉండి ప్రోత్సహించాలి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
బాలికలకు తల్లిదండ్రులు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి లక్ష్య సాధన కోసం ప్రోత్సహించాలని జెండర్ స్పెషలిస్ట్ హర్షిత అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ హర్షిత మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమైతుందని పేర్కొన్నారు. స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్సియల్ లిట్రసీ సుజాత బాలికలకు బాల్య వివాహాలు, బాల కార్మికులు, గృహహింస చట్టం, చైల్డ్ లైన్, సఖీ సెంటర్, భరోసా సెంటర్, హెల్ప్ లైన్ సెంటర్, 181,100,1098 వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, పాఠశాల అధ్యాపకులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హర్యానాయక్ తండాలో పోషణ మహోత్సవ వేడుకలు




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని హర్యానాయక్ తండాలోని అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాలు పోషణ పక్షం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తూటి పావని మాట్లాడుతూ ఇలాంటి పోషణ అమావాస్య విడుదలను ప్రజలు వినియోగించుకో వాలన్నారు. చిన్నారులకు బాల్యంలోనే పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యవంతు లుగా ఉంటారన్నారు. అలాగే పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులను రాకుండా చేసుకోవచ్చున్నారు. సూపర్వైజర్ రాధ, అంగన్వాడీ టీచర్లు స్వరూప రాణి, కవిత, సరిత, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**-ఓటరు జాబిత పరిశీలన**

**దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
యువతి యువకులు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు కె.శ్రీధర్ అడిషనల్ కలెక్టర్ తానాజీ అన్నారు. మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, హన్మకొండ ఆర్డీవో వాసుచంద్ర, ఎమ్మార్వో రవి చంద్ర పాల్గొన్నారు.



## మండలంలో పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హరిహర క్షత్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల సహాయంతో పస్రా నాగారం 9వ వార్డులో, నేషనల్ హైవే రోడ్డు 8వ వార్డులో దాతల సహాయంతో ఏర్పరచిన మట్టి గణానాధుని దగ్గర దాతల సహాయంతో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశీర్వాదాలు అన్న ప్రసాదాలు పొందినారు. ఈ కార్యక్రమంలో పసర గ్రామ పూజారి డింగిరి రంగాచారి వచ్చిన భక్తులకు పూజలు జరిపి ఆశీర్వాదాలు అందించి వచ్చే బుధవారం 27వ తారీకు మండలం మొత్తం నిమజ్జనం జరపాలని భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పట్టపు వెంకటరెడ్డి, సూడి సతీష్‌రెడ్డి, భూక్య సమ్మయ్య, మల్లారెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, బెల్లి వెంకన్న, రేగుల జంపయ్య, రాజు, సంపత్, సత్తిరెడ్డి, నరేష్, సురేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## 33శాతం మహిళా బిల్లులో బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ మహిళల వాటా ఎంత..?

**-ధర్మ సమాజ్ పార్టీ ఏటురునాగారం మండల కమిటీ**



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ధర్మ సమాజ్ పార్టీ ఏటురు నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన 33శాతం మహిళా బిల్లును వ్యతిరేకిస్తు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు సురేష్ మహారాజ్ మాట్లాడుతూ..33శాతం బిల్లు పేరుతో దొరలకు బదులుగా దొరసానులు రాజ్యంలోకి రావడానికి చేస్తున్న కుట్ర అని ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ఈ బిల్లును వ్యతిరేకిస్తుంది. 33శాతం మహిళా బిల్లులో భారత రాజ్యాంగం ప్రకారం 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మహిళలకు వాటా కల్పించే వరకు పోరాటం చేస్తా మని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం మరియు దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగుజిల్లా కమిటీ సభ్యులు శరన్, రాజశేఖర్, తరుణ్, శరత్, సీతారామ్, రాజు, దేవి, అనూషా, సుమ, శ్రావణి, సౌజన్య, మహిళలు నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె



**తాడ్వాయి, ప్రభాతవార్త:**
తాడ్వాయి మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ..ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్య మంలో అంగన్వాడీల పాత్రను ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. కార్మి కులను బలహీన పర్చేందుకు ప్రభుత్వం కుట్రపన్నుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు పొందిన సంఘాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ నిరవధిక దీక్షలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గిర్నిబావిలో వాహనాల తనిఖీ

**-18 లక్షల రూపాయల నగదు సీజ్**



**దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి గిర్నిబావి సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాహనం నెంబర్ టిఎస్ 04 ఇజడ్ 6918 వాహనంలో 18 లక్షల 90 వేల రూపాయలు తరలిస్తుండగా నగదును నర్సంపేట ఏసిపి తిరుమల్ ఆధ్వర్యంలో దుగ్గొండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందిన కన్నెటి ప్రభాకర్ రావు, లక్ష్మన్ రావు నుండి 15 లక్షల 60 వేల రూపాయాలను స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. కారులో 2 లక్షలు కంచర్లకుంట మురళీధర్ రెడ్డి నుండి 1 లక్ష 30 వేలు మొత్తం రూ.18 లక్షల 90 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నమని పోలీసులు తెలిపారు. సీజ్ చేసిన డబ్బులను సరైన ఆధార పత్రాలతో నిరూపించి నగదు పొందాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఈ తనిఖీ దుగ్గొండి సిఐ కిషన్, ఎస్ఐ పరమేష్ పాల్గొన్నారు.

## నాగారంలో వైద్య శిబిరం



**నెక్కొండ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
మండలంలోని నాగారం గ్రామంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సుదర్శన్ ప్రారంభించారు. అనంతరం పల్లె దవఖాన వైద్యాధికారిని డాక్టర్ సుధా ఆధ్వర్యంలో పరీక్షలు జరిపి మందులు పంపిణి చేశారు. మొత్తం 102 మందికి పరీక్షలు నిర్వహించగా అలాగే 32 మందికి డెంగ్యూ మలేరియా రక్త పూత నమూనాలు తీసి పరీక్షించగా ఎవరికి వ్యాధి నిర్ధారణ కాలేదు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిబ్బంది ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజు, సిబ్బంది వినోద, ప్రవళిక, ఆశ కార్యకర్తలు అరుణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మార్కెట్ చైర్మన్ పదవి గౌడ్‌కు కేటాయించాలి

**-మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్**



**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
నర్సంపేట మార్కెట్ చైర్మన్‌గా గౌడ కులస్తుని నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలంగాణా ఉద్యమంలో గౌడ కులస్థులు అగ్ర భాగాన నిలిచారన్నారు. తెలంగాణా రాష్ట్రం కోసం గౌడ ఉద్యమ కారులు నియోజకవర్గంలో ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో నష్ట పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు రాష్ట్రం సిద్ధించ్చాక మంచి రోజు వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో 30 వేల పై చిలుకు ఓట్లు గల గౌడ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, మంజుల రాజేందర్ గౌడ్, మచ్చిక రాజు గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, శీలం వీరన్న గౌడ్,, దొంతి సంతోష్ గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, గండి యాదగిరి గౌడ్, జునూరి శోభన్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, మేరుగు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలి

-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్



మల్హర్‌రావు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
గృహలక్ష్మీ పథకంలో అనర్హులను వెంటనే తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని బిజెపి మల్హర్‌రావు మండల అధ్యక్షుడు ముడి తనపెల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఓ విక్రమ్ కుమార్‌కు వినతిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకంలో మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు ఆయా గ్రామాల్లో కొందరూ బిఆర్ఎస్ నాయకులు చేతివాటం ప్రదర్శించి అనర్హులకే పథకాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను గుర్తించి చేయవలిసిన ప్రక్రియను బిఆర్ఎస్ నాయకులే అధికారాన్ని అడ్డం పెట్టుకుని తమ బంధువులకు, తమ కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రొసిడింగ్‌లు ఇప్పించుంటూ పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. మండల అధికారులు అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి సొంత ఇల్లులేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేస్తూ ఇండ్లు, బిల్డింగ్స్ ఉన్న వారిని అర్హులుగా ప్రకటించారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే పథకాలు కట్టబెట్టారని ప్రభుత్వ పథకాలు ఏమన్నా వారి జాగీరీ వారి ఇంట్లో నుండి ఇస్తున్నారా అని ప్రశ్నించారు. వెంటనే గృహలక్ష్మీ జాబితాలో అనర్హుల పేర్లు తొలగించి అర్హులైన పేద వారికి న్యాయం చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్పడం తథ్యం అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు రాగం సతీష్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ నిషాన్ పాషా, మండల కార్యదర్శి ఊట్నూరి శ్రావణ్, తాడిచర్ల గ్రామస్థులు మేనం సంతోష్, సురేష్, మోతుకూరి రాజమల్లు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రెండ్స్ యూత్ గణపతి మండపంలో కుంకుమ పూజ



మల్హర్‌రావు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్లలోని సుంకరిపల్లె ఫ్రెండ్స్ గజానన మండపం వద్ద శనివారం ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఊట్నూరి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తిర్రి అశోక్, పైడాకుల సమ్మయ్య, గుంటుకు తిరుపతి, కోట నవీన్, సురేష్, సుదర్శన్‌చ రాచర్ల చందు, సాయి, గణేష్, చింటూ, నరేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గణపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
మండలంలోని చెల్పూర్ గ్రామంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సర్పంచ్ నడిపెల్లి మధుసూదనారావు చెక్కులను అందజేశారు. లబ్దిదారులు నీల్ల లక్ష్మీ, భద్రయ్య, బానోత్ భరత్‌లకు సుమారు రూ.60వేల చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పాలసాని లక్ష్మీనరసింహ రావు, ఉపసర్పంచ్ రజియా, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న, సీనియర్ నాయకులు చెన్నూరి మధూకర్, వార్డు సభ్యులు రవీందర్, శ్రీనివాస్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపంచాయతీ ఆపరేటర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
ఈపంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండలంలోని ఆపరేటర్లు సురేష్, భాస్కర్, మహేష్ లు కోరారు. ఎంపిడిఓ రామయ్యకు, ఎంపిఓ రామకృష్ణకు వినతిని అందజేశారు.

## ఘనంగా కుంకుమార్చన పూజలు



గణపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని ఐబిగెస్ట్ హౌజ్, ఎస్సీ కాలనీలోని గణపతి మండపాల వద్ద కుంకుమార్చన పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రకరకాల పిండి వంటను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.

## కాటారం ఆదర్శనగర్ చెస్ పోటీలు



కాటారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
కాటారం మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల స్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నట్లు ఆదర్శనగర్ కమిటీ ఛైర్మన్ ఆత్మకూరి కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు కుమార్ : 9177414878, ఎంపిపి సమ్మయ్య 94407644437 సంప్రదించాలని కోరారు.
08 ఫోటో

## పశువులకు గర్భాదారణ పరీక్షలు చేయించాలి

-పశుసంవర్థక శాఖ ఏడి వెంకన్న



చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
పశువులకు విధిగా గర్భాధారణ పీరక్షలు చేయించాలని పశుసంవర్థక శాఖ ఏడి వెంకన్న అన్నారు. మండలంలోని ఏలేటి రామయ్యపల్లిలో ఉచిత శిభిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి సరోజన, గోపాల మిత్ర సూపర్‌వైజర్ ప్రకాష్ రెడ్డి, సిబ్బంది నెహ్రూ నాయక్(విఎ), సూత, గోపాల మిత్రులు లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకే శిలఫలకాలు

-వైస్ ఎంపిపి విడిదినేని అశోక్



గణపురం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
ఎన్నికల ముందు శిలఫలకాలు ప్రారంభిస్తున్నట్లు ప్రజలను మభ్య పెడుతున్నారని, మండ లాన్ని 4సంవత్సరాలలో అభివృద్ది చేసింది శూన్యమని కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపిపి విడిదినేని అశోక్ అన్నారు. బుద్దారం సర్పంచ్ గండ్ర ఆగమరావు, గ్రామశాఖ అధ్యక్షుడు కృష్ణ, దూడపాక పున్నం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపద వనాలను సందర్శించిన అదనపు కలెక్టర్



చిట్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
మండలంలోని ఒడితల, నైన్‌పాక గ్రామాలలోని తెలంగాణ సంపద వనాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. జడ్పీటీసీ సాగర్, ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఏపిఓ అలీమ్, టెక్నికల్ అసిస్టెంట్ అపర్ణ, పంచాయతీ కార్యదర్శులు వినోద్, విష్ణువర్ధన్, ఎఫ్ఏలు, మేట్లు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలం ఏర్పాటు

మల్లంపల్లి ప్రజల కలనెరవేరింది



ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాడు ములుగు జిల్లా, ములుగు మున్సిపాలిటి ఏర్పాటు జరుగగా, నేడు మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్కో ఛైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని మల్లంపల్లి మండలం కావాలని ప్రజలు గత కొన్నేళ్లుగా ప్రభుత్వాన్ని కోరారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను గౌరవించిన సిఎం కేసిఆర్ నేడు మల్లంపలి ని కొత్త మండలంగా ప్రకటించారని పేర్కొన్నారు. మండలం ఏర్పాటుకు సహకరించిన సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కేటిఆర్‌కు, హరీష్ రావుకు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత మల్లంపల్లి మండల ప్రజలకు ఉందని ఆయన తెలిపారు.

## మా భూములు వదిలేయండి

గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో సర్వే నంబర్ 298/1 సర్వే నంబర్‌లో ఉన్న తమ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవద్దని, ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆ ప్రాంత వాసులు బి లాలు, బి బాలు, బి వాల్యలతో పాటు పలువురు గిరిజన రైతులు విజ్ఞప్తి చేసారు. అనేక సంవత్సరాలుగా వారసత్వంగా తాము సాగు చేసుకుంటున్న సుమారు పది ఎకరాల్లో ఏకలవ్య ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం కొరకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై తాము హైకోర్టును ఆశ్రయించి స్టేటస్‌కో ఉత్తర్వులు తెచ్చుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా తమ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ భూముల్లో ఇళ్లు కట్టుకొని ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నామని, వ్యవసాయబావి ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లులు కూడా చెల్లిస్తున్నామని తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు ఈ సర్వేనంబర్‌లోని భూముల్లో నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయవద్దని విజ్ఞప్తి చేసారు.

# కారెక్కిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ ఉప్పలయ్య

**-గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి**



రాయపర్తి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
రాయపర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ ఐత ఉప్పలయ్య, మాజీ వార్డు సభ్యులు గూడ పల్లి మల్లయ్య, అయిత శంకర్, అంబేద్కర్ కాలనీ కుల పెద్ద పేరని యాకయ్య, గౌరీ సాయిలు శనివారం పాలకుర్తిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులు అయి ఇతర పార్టీల నుండి భారీగా బిఆర్ఎస్‌లోకి చేరికలు జరుగుతున్నట్లు తెలిపారు.పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, మండల నాయకులు ఎండి నయీమ్, పోగులకొండ వేణు, ఉబ్బని యాదగిరి, ముద్రబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-నోడల్ అధికారి ఉండ్రాతి సృజన్ తేజ**

రాయపర్తి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీకుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల నోడల్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ అన్నారు. శనివారం మండలంలోని గట్టుకల్లు యుపిఎస్, మైలారం గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల లను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు రాబట్టాలని అన్నారు. విద్యా ర్థులు ప్రతిరోజు పాఠశాలలకు రావాలని, ఉపా ధ్యాయులు బోధించే పాఠాలను చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపాలని చెప్పారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.వారంలో 3 రోజులు గుడ్డు,3రోజులు రాగి జావాను పిల్లలకు అందించాలని సూచించారు.దీనిపై ఉపా ధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిశాల మల్లేశం, అజ్మీర ఉమా, ఉపా ధ్యాయులు మేరీ మార్గరేటా, శ్రీనివాస్, కృష్ణ



వేణి, గ్రామ సర్పంచ్ చిన్నాల వనజాలక్ష్మి నారా యణ, పాఠశాల చైర్మన్ లింగయ్య, సిహెచ్ రాంబాబు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ధానాల కన్నా అన్నదానం మిన్న



రాయపర్తి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు.శనివారం మండలంలోని పన్యానాయక్ తండ గ్రామంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నరసింహ చార్యులు, సర్పంచ్ భూక్య వెంకట్ రామ్, ఎంపీటీసీ భూక్య క్రాంతి, నాయకులు వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య ఎంపిపి జన్మదిన వేడుక

కేసముద్రం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త
కేసముద్రం ఎంపిపి ఓలం చంద్రమోహన్ శనివారం తన జన్మదిన వేడుకలను కేసముద్రం కట్టుకాలువ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులతో సంబురాలు జరుపుకోవడంతో పాటు పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులకు మంచినీళ్ల బాటిళ్లు, పెన్సిళ్లు, మిఠాయిలు, పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వీరునాయక్, పిడిఎస్ఎస్ కార్యదర్శి బంశెట్టి వెంకటేష్, విజయ, హెచ్ఎం రమాదేవీలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయకుడికి కుంకుమ పూజలు



పరకాల,ప్రభాతవార్త
పరకాట పట్టణం శ్రీనగర్ కాలనీలో మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ జెజ్జంకి పూర్ణచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహిళ మణులు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పురోహితులు సుమన్ ఆధ్వర్యంలో గణేశునికి నవరాత్రులు అంగరంగ వైభవంగా ఉదయం సాయం త్రం గణనాథుడి పూజలు అందుకుని శుక్రవారం రాత్రి మహిళా మణులచే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఆ గణేశుని ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలు కలగాలని వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.కార్యక్రమంలో శ్రీనగర్‌గణేష్,ఉత్సవ కమిటీ నిర్వాకులు దార్న నారాయణదాసు,యారమల్లారెడ్డి,బండి సదానందం,సుప్రీత్,రామగిరి శివప్రసాద్,కూర రక్షిత్,దొమ్మాటి ఆకాష్,బోనగాని తరుణ ్,మచ్చిక లిఖిత్ మహిళలు పాల్గొన్నారు.

## ప్రకాష్‌రెడ్డి ఆశయాలతో కృషి చేయాలి



పరకాల,ప్రభాతవార్త
అమరజీవి,సిపిఐ నాయకుడు దివంగత కాటంగూరి ప్రకాష్‌రెడ్డి ఆశలతో ముందుకు సాగాలని భక్తులు ఉద్ఘాటించారు.ఆయన 62వ వర్ధంతి శనివారం కారల్ మార్క్ కాలనీలో జరిగింది. బాలాజీ వేణుగోపాల్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతికుమార్ మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం వారి హక్కుల కోసం పోరాడారని కొనియా డారు.ఆయన ఆశయ సాధన కోసం దోపిడి లేని సమాజ నిర్మాణం కోసంపోరాటం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో దేవరకొండ పోషక్క,గరీబ్ సాబ్,శ్రీహరి,హసీనా,ఉపేందర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ వార్త

## వైద్య ఆరోగ్యశాఖ జీవో 142 రద్దు చేయాలి



హన్మకొండ,ప్రభాతవార్త
వైద్య ఆరోగ్యశాఖలోని జీవో 142 రద్దు చేయాలని హన్మకొండ,వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వ హిస్తున్నట్లు జీవో 142 రద్దు పోరాట కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు బానోత్ నెహ్రూ చందు,యాద నాయక్, మాధవరెడ్డి, రవీందర్, మధుసూదన్‌రెడ్డి,ప్రసాద్‌లు తెలిపారు.ఈ సందర ్భంగా వారు మాట్లాడతూ వైద్య ఆరోగ్య ఉద్యోగులకు రాష్ట్ర ప్రజలకు మొత్తంగా వైద్య ఆరోగ్య రంగానికి గొడ్డలి పెట్టు లాంటి ఈ జీవో 142 రద్దు చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలని అన్నారు.క్షేత్రస్థాయిలోఅనుభవం ఉన్న వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాకారుల నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి క్షేత్ర ్స్థాయిలో సమాచారాన్ని సలహాలు సూచనలు తీసుకోకుండాతమ ఇష్టాను సారంగా ఈ జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4వేల పైచిలుకు పోస్టులకు రద్దు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూదీన్ని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. జీవో రద్దు అయ్యే వరకు పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోరాటలు చేస్తామని హెచ్చరించారు.ఈ నెల 25వ తేదీనపది గంటకు జిల్లా వైద ్య ఆరోగ్యశాఖ కార్యా లయం ముందు ధర్నాకు వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యో గులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో స్టీరింగ్ కమిటీ సమావేశంలో విద్యాసాగర్, వాణి,సుప్రియ, పద్మ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బయోలాజికల్ సంస్థలో పరిశోధన

**విద్యార్ధులకు అవకాశాలు కల్పిస్తున్నాయి**

**వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ సతీష్‌కుమార్**



హన్మకొండ,ప్రభాతవార్త
వడ్డెపల్లి హన్మకొండ పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల స్వయం ప్రతిపత్తిలో లైఫ్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్ధులకు లైఫ్ సైన్స్ కోరు ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా స్తానిక ఎన్ఐటి ప్రొఫెసర్ సతీష్ హాజరయ్యారు.కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ నేటి కాలంలో లైఫ్ సైన్స్ విద్యార్ధులకు అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలంటే సబ్జెక్టుకు సంబ ంధించిన అవగాహన ఉండాలన్నారు.పరిశోధనా అవకాశాలు అంది పుచ్చుకోవడానికి గాని కష్టపడాలని అనేక బయోలాజికల్ సంస్ధలు పరి శోధన విద్యార్ధులకు చాలా అవకాశాలు ఇసున్నాయన్నారు. కార్యక్ర ్మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని,అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి పార్వతి,పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి.రామకృష్ణ, డాక్టం ్రేణుక, అధ్యాపకులు బృందం పాల్గ్ొన్నారు.

## గ్రూప్ I పరీక్ష మళ్లీ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు

హన ్మకొండ,ప్రభాతవార్త
తెలంగాణలో మరోసారి గ్రూప్ 1 పరీక్ష రద్దు అయింది.అ మేరకు శనివారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో రెండు సార్లు గ్రూప్ 1పరీక్షలు రద్దు అయినట్లుతెలిసింది.హైకోర్టు నిర్ణయంపై ప్రభుత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది.తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షపై హైకోర్టు కీలక తీర్పు నిచ్చింది.బయోమెట్రిక్ హాజరు

# నిరుద్యోగుల వైపు నిలబడినందుకు నాయస్థానానికి ధన్యవాదాలు -బిఎస్పీ




ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మండలంలో శనివారం బీఎస్పీ మండల అధ్యక్షులు ఎంపెల్లి రాజు ఆధ్వర్యంలో గ్రూప్-1 ప్రిలిమినరి రద్దు హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ ములుగు అసెంబ్లీ ఇంచార్జీ గద్దం బిక్షపతి గౌడ్, బీఎస్పీ ములుగు అసెంబ్లీ అధ్యక్షులు ఎంపెల్లి వీరాస్వామి, ములుగు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈసం హరికృష్ణ మాట్లాడుతూ..గ్రూప్-1 రద్దుచేసి న్యాయస్థానం నిరుద్యోగుల వైపు నిలబడ్డందుకు నాయస్థానానికి బిఎస్పీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తు, గ్రూప్-1 నిరుద్యోగుల కోసం అమర నిరాహార దీక్ష, సత్యాగ్రహం దీక్ష చేసిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బహుజనులు కాబోయే ముఖ్యమంత్రి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలుపుతూ, నిరుద్యోగుల పక్షాన నిలబడేది బిఎస్పీ మాత్రమే అన్నారు. టిఎస్ పి ఎస్ సి చైర్మన్ డాక్టర్ జనార్ధన్‌రెడ్డి వెంటనే రాజీనామ చేయాలి, ఈ కేసును వెంటనే సిబిఐ కి అప్పగించాలి. మొత్తం టి ఎస్ పి ఎస్ సి కమిషన్ రద్దు చేయాలి, టి ఎస్ పి ఎస్ కమిషన్ పూర్తిగా ప్రక్షాళన చేసి కొత్తవారు నియమించిన తర్వాతే మిగతా పరీక్షలు నిర్వహించాలి, గ్రూప్-1 కుంభకోణంలో తెలంగాణ సీఎం కెసిఆర్ మరియు కెటిఆర్ కుటుంబ పాత్రను ఇప్పటికైనా వెలుగు తీయాలి, కొత్తగా వచ్చిన 270 ఓఎంఆర్ సీట్లపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని బీఎస్పి పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఎస్సిసి ములుగు నియోజకవర్గ ఇంఛార్జి మందపెల్లి సాగర్, బివిఎఫ్ ములుగుజిల్లా కన్వీనర్ వావిలాల కిషోర్, బీఎస్పీ మండల నాయకులు ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును బహిష్కరించిన కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలి

ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : మహిళా రిజర్వేషన్ బిల్లును బహిష్కరించిన ముగ్గురు ఎంపీలకు తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్పాలని తెలంగాణ రాష్ట్ర పునరుత్పాధక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ ఏరువ సతీష రెడ్డి అన్నారు. ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ సభకు హాజరై ఓటింగ్ సమయంలో బహిష్కరించి బయటకు వెళ్లారని ఆయన తెపారు. దీన్ని బట్టి చేస్తే మహిళలకు, మహిళా సాధికరతకు తెలంగాణ కాంగ్రెస్ వ్యతిరేకమని దీని ద్వారా తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రేస్ పార్టీ నాయకులకు ఇష్టంలేనట్లుందని సతీష్ రెడ్డి తెలిపారు.

# కుక్కలు, కోతులతో బెంబేలెత్తుతున్న ప్రజలు

**చిన్న పిల్లలు, విద్యార్థులపై దాడి**
**పట్టించుకోని గ్రామ పంచాయతీలు**
**నియంత్రించాలని జిల్లా ప్రజలు వేడుకోలు**

ములుగు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త : ఓ వైపు కోతుల బెడద, మరోవైపు కుక్కల బెడద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ములుగు జిల్లాలో నెలకొంది. కుక్కలు, కోతుల బెడదను నివారించాల్సిన బాధ్యత ఆయా గ్రామపంచాయతీల పాలకమండల్లపై ఉన్నప్పటికీ వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ములుగు జిల్లాలో మొత్తం 177 గ్రామ పంచాయతీలు ఉండగా నూటికి 90 శాతం అటవీ గ్రామాలే కావడంతో కోతులు గుంపులు గుంపులుగా ఆయా గ్రామాల్లోకి వచ్చి ఇళ్లలోకి చొరబడి అందినకాడికి తినే వస్తువులను తీసుకొని పోతున్నాయి. ఇంట్లో ఆదమరిచి ఉండటం, తలుపులు తెరిచి ఉండటం అదనుగా వెంటనే ఇంట్లోకి చొరబడుతున్నాయి. ఇంటి పెరట్లో పెట్టిన కూరగాయలు తెంపి కొరికి పడేయడం, జామ, మామిడి వంటి పండ్లను తెంపుకొని తినడం జరుగుతుంది. దీనితో ప్రజలు ఇంటి పెరట్లో కూరగాయల చెట్లు, పండ్ల చెట్లు పెంపకానికి ఆసక్తి చూపడం లేదు. పాఠశాలకు



వెళ్లే క్రమంలో విద్యార్థులపై, పనుల నిమిత్తం బయటకు వెళ్లే ప్రజలపై కోతుల దాడులు చేసి గాయపరుస్తుండటంతో వారు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామాల్లో వందల సంఖ్యలో కుక్కలు ఉండి నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. కోతులు దాడులు చేసిన మాదిరిగానే కుక్కలు ఇండ్లలోకి చొరబడటం, రోడ్లపై గుంపులుగా ఉంటూ దారెంట వెళ్లే వారిపై దాడి చేసి గాయపరుచడం జరుగుతుంది. జిల్లాలోని ములుగు మండల ం జంగాలపల్లి సర్పంచ్ మనరగాని అనిత వినయ్ కుమార్ కోతుల పట్టేవారిని పిలిపించి బోను సహాయంతో పట్టి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గ్రామసర్పంచ్ గట్టు కుమార స్వామి గత మూడేళ్ల క్రితం కుక్కలకు మందుపెట్టి చంపే టీంను రప్పించి వాటిని చంపించి కొంతవరకు చర్యలు చేపట్టారు. ఇలా జిల్లాలో కొన్ని గ్రామాల్లో సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి కోతులను, కుక్కలను అరికట్టడానికి కొంతమేరకు కృషి చేసినప్పటికీ మెజార్టీ గ్రామాల్లో పట్టింపులేదు. కోతులు, కుక్కల దాడులతో గాయపడిన వారు వారం రోజుల పాటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ములుగు జిల్లాలో కోతులు, కుక్కల బెడద మరీ తీవ్రంగా ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్నారు. ఇప్పటికైనా ప్రజల సంక్షేమం దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలోని ఆయా గ్రామాలలో కోతులు, కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుల నిరవధిక సమ్మె

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : కేయూలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల అందరిని రెగ్యులరైజ్ చేయాలనే లక్ష్యంతో గత రెండునెలల నుంచి వివిధ రూపాలలో నిరసన తెలియచేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఐక్య కార్యాచరణ సమితి పిలుపుమేరకు కేయూ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం నుంచి నిరవధికంగా విధులను బహిష్కరిస్తూ సమ్మె చేయబోతున్నట్లు కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె ద్వారా ప్రభుత్వానికి అదేవిధంగా సీఎం దృష్టికి చేరడానికి వారి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా



తమయొక్క కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఈ సమ్మె ద్వారా తెలియచేస్తున్నట్లు తెలిపారు. కుటాజేఏసీ చైర్మన్ డాక్టర్ పి.కర్ణాకర్ రావు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి రెగ్యులరైజ్ చేయాలనే సంకల్పంతో అనేక వినతిపత్రాలు వివిధ రకాలుగా తెలియచేసినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు కాబట్టే తేల్చుకోలేని స్థితిలో తప్పని పరిస్థితుల్లో ఈ సమ్మెబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సీఎం తమ విన్నపాన్ని మన్నించి మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో కమిటీ బాధ్యులు డా.చిర్ర రాజు, డా.మాదాసి కనకయ్య, డా. ఆరూరి సూర్యం, డా.బి.ప్రసాద్, డా.ఎల్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి గుడుంబా తాగితే.. కొడుకు గంజాయి తాగుతాండు

**ఇదో పురో పతనాగతి**
**పాడుబడిన భూములే అడ్డాలు**

పరకాల, సెప్టెంబర్22, ప్రభాతవార్త తాగుడుకు బానిసైన కొందరు తండ్రులు చివరికీ గుడుంబా తాగుతున్నారు. ఈ నీడలో ఎదిగిన కొడుకు పురోపతనాగతిలోకి వెళ్లి గంజాయి తాగుతాండు. ఇది పరకాలలోని పాడుబడిన భూముల్లో జరుగుతున్న తంతు. తక్కువ ధరకు దొరికే సిగరెట్ కొని అందులో సగం మేర పొగాకును తొలిగిస్తారు. అందులో గంజాయిని నింపి గంజాయిని ఎంజాయ్ చేయడం ఇప్పటి యువతరానికి షరా మామూలు అయిపోయింది. పాడుబడిన భూములు, భవనాలు వారికి నిలయాలుగా మారిపోయాయి. అలాంటి ప్రదేశాలు జనవాసాల మధ్య కూడా ఉన్నాయి. ఒక వైపు దేవాలయం, మరో వైపు మసీదులు ఉన్నా వారికి భయం లేదు. మందలిస్తే దేవుడు లేని ప్రదేశం ఎక్కడుందో చెప్పుఅంటూ నీతులు బెబుతూ దబాయిస్తున్నారని కొందరు బాధితులు తెలిపారు. జనావాసాల మధ్య గంజాయి ఎంజాయ్ జరుగుతోందని 100కు ఫోన్ చేస్తే అక్కడికి పోలీసులను పంపిస్తామని చెప్పడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని కొందరు బాధితులు తెలిపారు. ఇదిలా ఉంటే బహిరంగ ప్రాంతాల్లో ఒటే చెరువు శిఖాల వద్ద గంజాయి ప్రియుల అడ్డాలు ఉన్నాయన్నది ఇక్కడ బహిరంగ రహస్యం. వారికి గంజాయి సరఫరా చేసేవారు కూడా మాజీ స్మగ్లర్‌లే కావడం గమనార్హం. ఇక్కడ గంజాయివిక్రయించే వారిలో యువతీ యువకులు కీలక పాత్ర వహించడం గమనార్హం. గంజాయికి అలవాటు పడిన యువత కౌమార్యంలోనే కురు వృద్దుల్లా నిరసించి పోతునా ్నరు. అలాంటి వారి తండ్రులు గుడుంబా తాగి బరువు పనులు చేయలేని స్థితిలో అవస్థలు పడుతున్నా ఈ తనయులకు కనువిప్పు కలగడం లేదు. గంజాయి దమ్ములనుగుప్పుగా గప్పుగా వదలడం తప్ప వారికి భవిష్యత్తు గోచరించడం లేదు. కోస మేరపు ఏంటంటే పరకాలలో ఇంత తంతు కొనసాగుతున్నా పోలీసులు గానీ, ఎక్సైజ్ అధికారులు గానీ చర్యలు తీసుకోకపోవడం వెనక మతలబు ఏంటనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# 20వరోజుకు చేరిన కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన దీక్షలు



ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని కేయూ అధ్యాపకులు డాక్టర్ వీణ డిమాండ్‌చేశారు. శనివారం కేయూలోని పరిపాలన భవనం ముందు నిరసన కార్యక్రమానికి ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 141రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులర్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్సిటీ అధ్యాపకులు ప్రసన్న రాణి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో దయాకర్, శివప్రసాద్, తూర్పాటి వెంకటేశ్ కూర్చోగా కార్యక్రమంలో డాక్టర్ ఆర్టిప్రసాద్, శశిధర్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, లక్ష్మీ, స్వప్న, మధుకర్‌రావు, అమరేందర్, కుమార్, డాక్టర్ కవిత, డాక్టర్ రమేష్, డా.ప్రియాంక, డా.సంగీత్‌కుమార్, సుజాత, సునీత, శివప్రసాద్, కుమార్, ప్రియాంక, డాక్టర్ సంగీత్‌కుమార్, చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనవారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**-ఎంపీపీ సూడి శ్రీనివాస్ రడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గోవిందరావుపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు గ్రామ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు గోవిందరావుపేట ముఖ్య నాయకులతో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఓటు పాత్ర చాలా కీలకమైనదని, సమర్థవంతమైన నాయకత్వం ఎన్నుకోవడం ద్వారా అభివృద్ధి, ప్రజల సంక్షేమ పథకాలు సక్రమంగా పొందడంతో పాటు ప్రజలు ప్రశాంతమైన జీవనం గడపవచ్చని, ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని తెలిపారు. తేదీ 01-01-2023 నాటికి 18సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలను నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని తెలిపారు. ఓటర్లు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు గాను ప్రభుత్వం ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను రూపిందించడం జరిగిందని, ఈ ద్వారా ఓటరు సేవలు సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని, 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ యాప్‌ను వినియోగించుకోని ఫారం-8ఎ, ఏవైనా సవరణలు ఉన్నట్లయితే-8, జాబితాలో పేరు తొలగింపు కొరకు ఫారం-7 ద్వారా సరి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామల్లో సర్పంచులు సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, సమావేశం ఏర్పాటు చేసుకుని ఎంపీపీ ఇచ్చిన ఓటర్ లిస్టు చర్చించి రాని వారి పేర్లను తొలగించవలసిన సమావేశంలో చర్చించి, యువతీ, యువకులను ప్రజలను చైతన్యపరిచి గ్రామ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకునే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపునేని సాయికుమార్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు, గోవిందరావుపేట ప్రధాన కార్యదర్శి లకావత్, నరసింహ నాయక్, పృధ్వీరాజ్ ఉట్ల, గోవిందరావుపేట మీడియా అండ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చుక్క గట్టయ్య, గోవిందరావుపేట మండల ఉపాధ్యక్షులు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, తాటికొండ శ్రీనివాస చారి, నామ్ పూర్ణచందర్, గూడూరు శ్రీను, కొండ రమేష్, జి కనకయ్య, బి రఘు, వి. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు**



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయా లని మాజీ ఎంపిపి జాడి రామరాజు నేత, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో తహసీల్దార్ సంధ్యారాణికి శని వారం వినతిపత్రం అందజేశారు. ఈ సదర్భంగా రామరాజు నేత మాట్లా డుతూ ఏటూర్‌నాగారంలో ఆధార్ సెంటర్ లేక పోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, మంగపేట, తాడ్వాయి, ములుగు ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సి న పరిస్థితి వస్తుందని వెంటనే అధికారులు స్పందించి ఏటూర్‌నాగారంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యారాణి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, యువ మోర్చా మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా నవీన్



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా గద్దల నవీన్‌ను నియమిస్తూ శనివారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క నియామక పత్రాన్ని నవీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఈ పథవి అప్పగించినందుకు ఎమ్మెల్యే సీతక్కకు, జిల్లా యువజన అధ్యక్షుడు భానోత్ రవిచందర్, జిల్లా నాయకులు మండలపార్టీ నాయకత్వానికి కార్యర్తలకు, కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళిరెడ్డి , జిల్లా అధ్యక్షులు పైడాకుల ఆశోక్, యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, జిల్లా అసెంబీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, వావిలాల నర్సింహారావు, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు సరికొప్పుల శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లంపల్లిని మండలంగా ప్రకటించిన సిఎం కేసిఆర్

**ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు**

**ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా, ములుగు మండలంలోని మల్లంపల్లిని మండలంగా ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు మండలం కావాలని కోరుతూ వివిధ రూపాల్లో తమ ఆకాంక్షను ప్రదర్శించారు. మల్లంపల్లి ప్రత్యేక మండలం ఏర్పాటు విషయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థిని బడే నాగజ్యోతిలు ప్రత్యేక శ్రద్ధతో మండలం ఏర్పాటుకు కృషిచేశారు. ఈ ప్రాంత ప్రజల కోరికను వారు మంత్రులు కేటిఆర్, తన్నీరు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథో డ్‌ల నేతృత్వంలో వారు సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనితో స్పందించిన ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజల ఆకాంక్షను గౌరవించి మల్లంపల్లిని కొత్త మండలంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థిని బడే నాగజ్యోతి సిఎం కేసిఆర్‌కు, మంత్రులు కేటిఆర్‌కు, తన్నీరు హరీష్ రావుకు, ఎర్రబెల్లి దయాకర్ రావుకు, సత్యవతి రాథోడ్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా మల్లంపల్లి మండలం ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాగా మండలం ఏర్పాటు విషయంలో చొరవ చూపిన బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబుకు, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిలకు గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి, ఎంపీటీసీ ప్రభాకర్ రావు, ఆత్మ చైర్మన్ చంద చక్రపాణిలు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగు వార్త

## మహిళా రిజర్వేషన్ బిల్లును బహిష్కరించిన

**కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలి**

**తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి**

**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
మహిళా రిజర్వేషన్ బిల్లును బహిష్కరించిన ముగ్గురు ఎంపీలకు తెలంగాణ ప్రజలే బుద్ది చెప్పాలని తెలంగాన రాష్ట్ర పునరుత్పాధక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ ఏరువ సతీష రెడ్డి అన్నారు. ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ సభకు హాజరై ఓటింగ్ సమయంలో బహిష్కరించి బయటకు వెళ్లారని ఆయన తెపారు. దీన్ని బట్టి చేస్తే మహిళలకు, మహిళా సాధికరతకు తెలంగాణ కాంగ్రేస్ వ్యతిరేకమని దీని ద్వారా తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాంగ్రేస్ పార్టీ నాయకులకు ఇష్టంలేనట్లుందని సతీష్ రెడ్డి తెలిపారు.

## ములుగు ప్రాదేశిక జిల్లా స్థాయి కమిటీ

**సభ్యులుగా పొన్నం సంతోష్ గౌడ్ నియామకం**



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
ములుగు ప్రాదేశిక జిల్లా స్థాయి కమిటీ సభ్యులుగా పొన్నం సంతోష్ గౌడ్‌ను ఎంపిక చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా సంక్షేమ అధికారిని ఇ. ప్రేమలత శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ దివా ్యంగుల హక్కుల చట్టం 2016 నిబంధన మేరకు ఏర్పాటు చేసిన కమిటీలో ఎక్స్ ఆఫిషియో చైర్మన్ జిల్లా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా జిల్లా ఎస్పీ, సభ్యులుగా అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు దివ్యాంగుల హక్కులు సాధికారత కోసం సేవలు అందించిన ప్రముఖ వ్యక్తులు ఈ కమిటీలో మెంబర్స్‌గా ఉంటారని, తనను ఎంపిక చేయడం సంతోషకరమని ఆయన తెలిపారు. కమిటీలో తనను సభ్యులుగా ఎంపిక చేసిన సందర్భంగా కలెక్టర్‌కు, జిల్లా సంక్షేమ అధికారికి, డిసేబుల్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రేస్ పార్టీ సర్పంచ్ భర్త బిఆర్ఎస్ లో చేరిక



**ములుగు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రాజేశ్వర్ రావు పల్లె గ్రామ సర్పంచ్ భర్త వేములపల్లి రవీందర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్‌లు ఆధ్వర్యంలో ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి సమక్షంలో కాంగ్రేస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, సీనియర్ నాయకులు కూరేళ్ల రామాచారి, ఆశాడపు దేవేందర్, చెన్న విజయ్, భిక్షపతి గౌడ్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, కోగిల మహేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమిటీ సభ్యులకు టీషర్టుల పంపిణీ

**వెంకటాపూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని బంజారా యూత్ వినాయక కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ శనివారం దర్శించుకొని ఏకదంతుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా యువకులకు టీ షర్టులు, జ్యూట్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర లో అన్ని వనరులు ఉన్నా అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉందని, నిస్వార్థంతో ఏ వ్యక్తి అయితే రాజకీయంలోకి ఆశయంతో



వస్తారో వారికి యువత ప్రోత్సాహం ఉండాలని ఆయన తెలిపారు. యూత్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ దేవ్‌సింగ్ ములుగు నియోజకవర్గంలో చాలా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా యూత్ వినాయక కమిటీ అధ్యక్షులు బానోతు యోగి, కోశాధికారి బానోతు కపిల్ దేవ్, కార్యదర్శి జర్పుల కరణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్, సభ్యులు రమేష్, గోపాల్, జీవన్, రవీందర్, రఘురాం, రాహుల్, రమేష్, నాగరాజు, జయరాం తదితరులు పాల్గొన్నా న్నరు.

# గణపయ్యా అందరిని చల్లగా చూడయ్యా

**-ఎంపీపీ సునీత ప్రవీణ్ గౌడ్**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

గణపయ్య దేవా ప్రజలందరినీ చల్లగా చూడ వయ్యా అంటూ నల్లబెల్లి ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ గ్రామంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం అన్నదాన కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండడంతో పాటు పాడిపంట సమృద్ధిగా పెరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గణపతి దేవుని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి, ప్రతాప్, శ్రీను, రాజు, రమేష్, సంకినేని రమేష్, యూత్ సభ్యులు రాజేశ్వర్ నవీన్, వంశీ, నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. త

**నల్లబెల్లిలో..**

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో సిద్ధి గణపతి దేవునికి ప్రత్యేక పూజలు భజనలు అన్నదాన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా గత 6 రోజులుగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రం లోని హనుమాన్ దేవాలయం సమీపంలో గల వాగ్దేవి కళా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాన్ని పలువురు భక్తులు ఆసక్తిగా తిలకించడంతోపాటు పూజలో పాల్గొ



న్నారు. అన్ని గ్రామాలలో ఆయా కుల సంఘాలు యువజన సంఘాలు షాపింగ్ కాంప్లెక్స్‌లు తదితర నిర్వాహకుల ఆధ్వర్యంలో చేపట్టిన గణపతి నవరాత్రి ఉత్సవాలు అంబరాన్ని అంటే విధంగా జరుగుతున్నాయి. మొత్తంగా భక్తులు అందరిని ఆ గణనాథుడు చల్లగా చూడడంతో పాటు పాడిపంట, వ్యాపారం సమృద్ధిగా పెరిగే విధంగా దుష్ట జ్యోష నివారణ జరిగే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థించారు.

## తక్షణమే పంట నష్టపరిహార చెక్కులను అందించాలి

**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ రాకముందే పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహార చెక్కులను చెల్లించాలని ముగ్ధుంపురం ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య గౌడ్ అన్నారు. శనివారం ముగ్ధుంపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట నుండి నెక్కొండ వెళ్లే దారిలో జయముఖి కాలేజ్ ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు, రైతుల కొరకు ధర్నా చేయడం జరిగింది. ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాటలే తప్ప



చేతలు లేవని గతంలో వడగాళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యమంత్రిని తీసుకొని వచ్చి ఆగ మేఘాల మీద ప్రకటనలు చేయించి ఇన్ని రోజులు గడుస్తున్నా పట్టించుకోకుండా 3 నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఎన్నికల కోడ్ వచ్చే ఈ సందర్భంలో మళ్లీ రైతుల ఓట్ల కోసం కల్లి బుల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే పంట నష్ట పరిహార చెక్కులను అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ గోపి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఇస్లావత్ నరాన్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు అల్లి అశోక్, మాజీ వార్డు సభ్యులు గన్నోజు రవీంద్ర చారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని

## వెండి లక్ష్మి ప్రతిమలు డ్రాలో గెలుపొందిన మహిళలు



**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

పట్టణంలోని 10వ వార్డులో పోచమ్మ ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం కుంకుమార్చన కుంకుమ పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహి ంచారు. వార్డులోని మహిళలందరూ ఉత్సాహంతో పాల్గొని గణనాథుని మండపంలో కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించి గణ నాథుని ఆశీస్సులు తీసుకోవడం జరిగినది. అందులో భాగంగా కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆలయ నిర్వాహణ కమిటీ వారు ప్రోత్స హ బహుమతులుగా మూడు వెండి లక్ష్మి ప్రతిమలను పెట్టగా అందులో మొదటి లక్ష్మి ప్రతిమ పసరుగొండ మానస రవి, రెండవ లక్ష్మి ప్రతిమ నాగిశెట్టి హర్షిని సంఘీత, మూడవ లక్ష్మి ప్రతిమ మమత ఐరన్ వారు డ్రాలో గెలుపొందడం జరిగినది. అట్టి లక్ష్మి ప్రతిమలను కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్ మరియు కార్యనిర్వాహన కమిటీ పోచమ్మ యూత్ అసోసియేషన్ వారు వారికి అందజేశారు. ఈ కార్యక్రమం నిశాంత్ శర్మ అయ్యగారు వార్డులోని మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణనాథుని యొక్క అశీస్సులు పొందారు.

## గణపతి పూజ అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు

**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం 18వ వార్డులో సాయి మిత్ర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దేవుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు. వేద పండితుని సమక్షంలో భారీగా మహిళలు, స్థానికులు పాల్గొని గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. నైవేద్యాన్ని సమర్పిం చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాయారాకుల సారంగపాణి, రావుల సతీష్ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు డా. రాణా ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నల్ల శివ శంకర్ రెడ్డి, తడిగొపనఉపల రణదీష్ ఇంకా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఆ గణనాధుని చల్లని అశీస్సులు మనందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంను పొదుపు సంఘం బాధ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయిమిత్ర సంఘం సభ్యులు అపరాధపు శ్రీనివాస్, కొప్పుల రమేష్, కొప్పుల కుమార్, అపరాధపు కుమారస్వామి, అపరాధపు సంపత్, అపరాధపు రవీందర్, పఅరాధపు రాజు, అచ్చ దయాకర్, రావుల రీగన్, గట్ల సాయి, రావుల చందు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి పేరుతో రాజకీయాలు చేయడం తగదు

**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఉన్న ముత్యాలమ్మ గుడి ముందు స్మశాన వాటిక ఆర్చి ఏర్పాటు చేయాలని కొంతమంది రాజకీయాలు చేయడం తగదని నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ హెచ్చరించారు. కొంతమంది రాజకీయ నాయకులు గుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్నారని ఆర్చి ఏర్పాటు చేయాలనుకుంటే స్మశాన వాటిక స్థలంలో ఏర్పాటు చేసుకోవాలే కానీ ప్రైవేట్ స్థలంలో ఏర్పాటు చేయడం తగాదన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం ముత్యాలమ్మకు బోనం సమర్పించేటప్పుడు స్మశాన వాటిక ఆర్చీ క్రింది నుంచి బోనం ఎత్తుకొని ఎలా పోతారన్నారు. ఇప్పటికైన రాజకీయ నాయకులు ఈ ఆలోచనను విరమింప చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# నర్సంపేట వార్త

## గణపతి పూజ అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం 18వ వార్డులో సాయి మిత్ర పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దేవుని నవరాత్రి ఉత్స వాలలో భాగంగా 6వ రోజు ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు. వేద పండితుని సమక్షంలో భారీగా మహిళలు, స్థానికులు పాల్గొని గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. నైవేద్యాన్ని సమర్పించారు. సాయి మిత్ర పురుషులు పొదుపు సంఘం వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, గంధం నరేందర్, ఇంకా పలువురు పాల్గొన్నారు. ఆ గణణాధుని చల్లని ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పొదుపు సంఘం బాధ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయి మిత్ర సంఘం సభ్యులు అపరాధపు శ్రీనివాస్, కొప్పుల రమేష్, కొప్పుల కుమార్, అపరాదపు కుమారస్వామి, రావుల సతీష్, సంపత్, చందు, సాంబయ్య, సాయి, చందు, సాంబయ్య, వెంకన్న, రవి, వంశీ, వెంకటేశ్వర్లు, రవికుమార్, రమేష్, సాంబయ్య, రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, కుమారస్వామి, రామోజీ మురళీ, శ్రీనివాస్, మనోహర్, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లకేలకు విడుదలైన మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం

**-హర్షం వ్యక్తం చేసిన ఏబిఎస్ఎఫ్ నాయకులు**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మధ్యాహ్నం భోజనం కార్మికులకు గౌరవ వేతనం ప్రకటించి నేడు ఎట్టకేలకు విడుదల చేసింది. దీంతో శనివారం ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసే కార్యక్రమాన్ని బస్టాండ్ కూడలిలో చేపట్టారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా మధ్యాహ్న భోజన కార్మికులకు హెల్పర్లకు బిల్లులతో పాటు గౌరవ వేతనం రాకపోవడంతో వారు దుర్భర జీవితం అనుభవిస్తున్నారని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేశా మని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో ఈ నిధులు విడుదల కావడం హర్షనీయమని ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, త్యాగరాజన్, వినయ్, సాగర్, విష్ణు, సాంబయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం మేను ప్రకారం పౌష్టికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాల్లో పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్న భోజన సిబ్బందిని ఆయన అభినందించారు. నిత్యం ఇలానే నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించి మేను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రయ్య, శ్రీనివాస్, నరేష్, రవి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

## ఎలెక్టోరల్ రోల్ అబర్వర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ. శ్రీధర్



**పోచమ్మమైదాన్, ప్రభాతవార్త :**
పటిష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఎలెక్టోరల్‌రోల్ అబర్వర్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ.శ్రీధర్ అన్నారు. బల్దియా కౌన్సిల్ హాల్‌లో వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై శనివారం ఈఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, సూపర్‌వైజర్లు, బిఎల్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సిద్ధం చేసిన తీరును పరిశీలించారు. ఓటర్ల జాబితాలో 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్ల నమోదు, ట్రాన్సు పార్మర్స్, దివ్యాంగుల నమోదు, మరణించిన, డబుల్ ఓటర్లు, శ్వాశతంగా వలస పోయిన ఓటర్ల తొలగింపు ప్రక్రియను, ఫారం నెంబర్ 6 ద్వారా ఓటర్ల నమోదు, 7,8 ద్వారా చేసిన మార్పులు, చేర్పుల తీరును పోలింగ్ బూత్‌ల వారీగా బిఎల్‌లు, సూపర్ వైజర్లను నేరుగా అడిగి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేవంలో జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాతట పాటు వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తహసీల్దార్‌లు ఇక్బాల్, నాగేశ్వరరావు, సూపర్ వైజర్లు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక అధికారి శ్రీధర్‌కు కమిషనర్ రిజ్వాన్ బాషా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.






# మనోవైకల్యం ఉన్నవారిపట్ల చేతల రూపంలో సహాయం చేయాలి

## సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్




**జనగామ టౌన్ , సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**
మనోవైకల్యం ఉన్నవారి ఎడల జాలిచూపవద్దని, జాలిగా మాట్లాడవద్దని అవకాశం ఉంటే వారికి మాటల రూపంలో కాకుండా చేతల రూపంలో సహాయం చేయాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సూచించారు. జనగామలోని కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మార్కస్ హోప్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కార్యాలయంలో వరల్డ్ డెఫ్ (సౌండ్ ఇంజనీర్) డే సందర్భంగా కార్యక్రమాన్ని మార్కస్ హోప్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్‌జీవో, పీఎల్‌వీ దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వినికిడి లోపం ఉన్నవారికి ఉన్న హక్కుల గురించి ఆయన వివరంగా తెలియచేశారు. మనోవైకల్యం ఉన్నవారికి ఏదైనా అన్యాయం జరిగినప్పుడు మాట రూపంలోకాకుండా రాతపూర్వకంగా మాకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ దృష్టికి తీసుకవచ్చి లిఖిత రూపంలో దరఖాస్తు అందచేస్తే వారికి న్యాయం జరిగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ సమస్యను ధైర్యంతోపోరాడాలని ఉదాహరణలతో వారికి అర్థమయ్యే విధంగా తెలియచేశారు. ప్రస్తుతం ప్రపంచంలో సౌండ్ ఇంజనీర్స్(చెవిటివారు) అందరితో పోటీపడుతన్నారని, ఒకప్పుడు సమాజంలో చులకనగా, హేళనగా చూడబడిన వీరు ప్రస్తుత రోజుల్లో వినికిడి విజ్ఞానం డెవలప్ కావడంతో సమాజంలో అందరితో సమానంగా గౌరవ మర్యాదలు పొందు తున్నారన్నారు. జిల్లాలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవా అధికార సంస్థ దృష్టికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో కె.పాపయ్య తన పాటతో వినికిడి లోపంతో బాధపడుతున్న వారి తలి దండ్రులకు అవగాహన కలిగేలా అందరిని ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇట్టబోయిన జ్యోత్స్న, తెలంగాణ రాష్ట్ర వికాలంగుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య, సుమలత, రమేష్, జనగామ అసోసియేషన్ డెఫ్, పీఎల్‌వి సుందరయ్య పాల్గొన్నారు.

# బల్దియా అధికారులు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే అరూరి సమీక్ష

**హన్మకొండ,ప్రభాతవార్త**
అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అలసత్యం వహించకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని బిఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశించారు.వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 13 డివిజన్లలో అభివృద్ధి పురోగతిపై కూడా కాన్ఫరెన్స్ హాల్లో నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులు వెను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి చేయడంలో జాప్యం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటేవెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు చేపట్టిన పనులను పూర్తి అయ్యే విధంగా చర్యలు



తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ఈఈలు రాజయ్య ,శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్‌కుమార్, మున్సిపల్ డిఈలు,ఏఈలు,వర్క్ ఇన్స్పెక్టర్లు, కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



**మహబూబాబాద్, ప్రభాతవార్త**
వర్షాకాలంలో కీటకజనిత వ్యాదులైన చికెన్‌గున్య, డెంగ్యూ, మలేరియా వ్యాదులు వ్యాపిస్తున్నందున గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి అంబరీష పెర్కొన్నారు. శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రతి మంగళవారం, శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. అసంక్రమిత వ్యాదులైన షుగర్, బిపి, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయాలన్నారు. ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువమొత్తంలో నమోదు అయ్యేలా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీలను 12వారాల్లో నమోదు చేయాలని, మొదటి రెండు టెస్టులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనూ, 3,4విడుత టెస్టులను జనరల్ ఆసుపత్రికి పంపించాలని ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. రెండు వారాల నుండి దగ్గు ఉంటే తెమడ పరీక్షలు చేయించాలన్నారు. వ్యాదినిరోదక టీకాలును 100శాతం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు శ్రావణ్, విజయ్‌కుమార్, డిపిఎం రుక్ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం సొసైటీ చైర్మన్,సీఈఓలపై అవినీతి ఆరోపణలు

## 7 కోట్ల అప్పుకు ఆధారాలు లేవు...రైతుల ట్రాన్స్ పోర్టు స్వాహా

## ఆరోపణలు చేసిన వైస్ చైర్మన్ సురెందర్‌రెడ్డి,డెరెక్టర్ తిరుపతి

**నడికూడ,ప్రభాతవార్త:**
వ్యవసాయ సహకార సంఘం లి.మాదారంలో అవినీతి జరుగతున్నట్టుగా ఆ సంఘం వైస్ చైర్మన్ చెలుమల్ల సురెందర్‌రెడ్డి,6వ వార్డు డైరెక్టర్ పొన్నం తిరుపతిలు ఆరోపిస్తున్నారు.ఈ సందర్బంగా వారు సంఘం చైర్మన్ లింగమూర్తి, సీఈఓ షర్ఫోద్దిన్‌లపై పత్రికా ముఖంగా పలు ఆరోపణలు చేశారు.సంఘంలో జరిగే లావాదేవాలను ఎవరికీ తెలియనీయకుండా చైర్మన్, సీఈఓలు అవినీతికి పాల్పడుతున్నట్టుగా తెలిపారు. వారి వివరాల ప్రకారం డీసీసీ బ్యాంక్ మేనేజర్‌ను సంప్రదించగా తెలుస్తున్న వివరాల ప్రకారం 14 కోట్ల అప్పుకు గానూ 7 కోట్లు రైతులపై ఉండగా మిగతా 7 కోట్ల అప్పుకు ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు.ఈ వివరాలను సీఈఓను అడగగా గత పాలకులు చేసిన అప్పుగా చెబుతున్నట్టుగా తెలిపారు.అంతే కాకుండా 2020 సంవత్సరంలో రభీ,కరీఫ్,రభీ మూడు ఫసల్‌కు గానూ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు 11 లక్షలు రూపాయలు చైర్మన్, సీఈఓలు డ్రా చేశారని ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన లోన్‌లు కూడా చైర్మన్ సొంత పరపతితో హైద్రాబాద్‌లో ఉంటూ ప్రవేట్ సంస్థలో పని చేస్తున్న వారికి ఇస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా చైర్మన్ తన పొంత లాభాల కోసం ఇతర సంస్థల నుండి (ఓడిసీఎమ్ఎస్) నుండి దాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వివరాలను అడిగితే దాటవేసే దోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు.మాదారం సొసైటీ నూతన పాలకవర్గం ఎన్నికైనప్పటి నుండి ఆదాయ వ్యయాల వివరాల కోసం హన్మకొండ డీసీఓ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరినప్పటికీ దరఖాస్తు ఇచ్చి నెల రోజులు దాటినా కూడా అధికారుల నుండి ఎలాంటి సమాచారం రాలేదన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్‌ను సంప్రదిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# నడి రోడ్డే ఆ గోవులకు గోశాల

## రహదారులే వాటికి అడ్డా

**పరకాల,ప్రభాతవార్త**
పరకాల పట్టణంలో జన్న కిడిసిన గోవుల సంఖ్య రోజు రోజుకీ పెరిగిపోతుంది. సాయ ం త్రం అయితే చాలు రహదారులపై బైఠాయిస్తాయి.సదరు గోవుల యజమానులు వాటిని పెంచడం ఫ్యాషన్‌గా మలుచుకున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం వాటి నుండి వచ్చే పాలను పిండుకుని దర్జాగా రోడ్డు మీదకి వదిలేస్తున్నారు. దీంతో రహదారులపై వాహనదారులు నరకయాతన అనుభవించాల్సి న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాటిని నియంత్రించాల్సి న పురపాలక సంఘం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో ఒక సారి రోడ్డమీద సంచరించే గోవులను పట్టణ శివారులోని పైడిపల్లి తాటివనం వరకు తరమి వేశారు.దాంతో పని అయిపోయినట్లుగా చేతులు దులుపుకున్నారు.తదనంతరం యద స్థితి పునరావృత ం కావడంతో రెండోసారి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసినా కుక్క తోక వంకరే అన్న చందంగా గోవులను రోడ్డు మీదకి వదిలేస్తున్నారు.ఆ గోవులు రహదారులపై మొబైల్ స్పీడ్ బ్రేకర్లు పరిణమిస్తున్నాయి.కొందరు అతివేగంగా వచ్చే వాహనదారులు బ్యాలెన్స్ అదుపు తప్పి పడిపోతున్నారు.ఇంత అద్భుతంగా జరుగుతున్నా నియంత్రణ చర్యలు తీసుకోవాల్సి న అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం విడ్డురమని పలువురు విమర్శిస్తున్నారు.నడిరోడ్డుపై సంచరించే గోవులను బంజరు దొడ్డికి తరలించాలని స్తానికులు వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# జనగామ వార్త



## మట్టివినాయక ప్రతిమ తయారీలో సెయింట్‌మేరీ విద్యార్థులకు పోటీ

*జనగామ టౌన్ , సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు వద్దగల సెయింట్ మెరీ పాఠశాలలో మట్టి వినాయక ప్రతిమను తయారు చేయడంలో విద్యార్థులకు శనివారం పోటీ నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జరిగిన పోటీ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని రకరకాల వినాయకుడి ప్రతిమలను తయారు చేశారని, పాఠశాలలో ఉన్న విద్యార్థులు మొత్తం పాల్గొని సుమారు 250మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్క విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయుల బృందంను యాజమాన్యం, ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఈ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

## నలుగురు ఆకతాయిలపై కేసునమోదు రిమాండ్

*జనగామ టౌన్ , సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*

ద్విచక్రవాహనంపై వెళ్లుతూ మహిళను తాకించి గొడవపడిన విషయమై మహిళ పిర్యాదు మేరకు నలుగురు ఆకతాయిలపై కేసునమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల మేరకు జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డలో వినాయక మండపం దగ్గర వాహనంతో స్పీడ్‌గా వెళ్లుతూ మహిళను తాకించాడని ఈవిషయమై సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి శనివారం వారిని అదుపులోకి తీసుకుని వాహనం సీజ్‌చేసి వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన చట్టరిత్యా కఠినచర్యలు తీసుకోబడునని ఈసందర్భంగా ఏసీపీ హెచ్చరించారు.

## అన్నదానం మహాదానం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*

అన్నదానం మహాదానం అని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నీలం యువరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగపురం ఇందిర హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తులు, యువకులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గణేష్ మండపం వద్ద అన్నదానం చేయడం నిర్వాహకుల అదృష్టం అన్నారు. వారిని గణపతి చల్లగా చూడాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, లింగాలసుభాష్‌రెడ్డి, కీసర దిలీప్‌రెడ్డి, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కావడి భాస్కర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సాగునీటి సిస్టర్న్ ప్రాజెక్టు పనులకు శ్రీకారం

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

*తరిగొప్పుల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



రైతుల సాగునీటి కష్టాలను తీర్చిదిద్దడంలో సీఎం కేసీఆర్ ఎప్పుడు ముందుంటారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. రాష్ట్రప్రభుత్వం రూ.62కోట్ల నిధులతో గండిరామవరం మల్లన్నగండి రిజర్వాయర్ నుంచి మండలకేంద్రంలోని బొత్తలపర్రె గ్రామ అంగరప్పకుంట ప్రాంతంలో సాగునీటి సిస్టర్న్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శనివారం శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత నియోజకవర్గాలు, జిల్లా, మండలాల వారిగా ఏ ప్రాంత రైతులు ఇబ్బంది పడకుండా సాగునీటి కష్టాలు తీర్చడానికి సీఎం కేసీఆర్ ముందున్నారని అన్నారు. బొత్తలపర్రె గ్రామం ఎత్తయిన ప్రదేశంలో సిస్టర్న్ నిర్మాణంతో చెరువులకు నీటిని నింపే డిజైన్ చేయడం జరిగిందన్నారు. మల్లన్నగండి నుంచి కాలువ వచ్చు మార్గ మధ్యలో వంపు ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీని ద్వారా బావులు బోర్లలో భూగర్భ జలం పెరిగే అవకాశం ఉందన్నారు. సీఎం కేసీఆర్ నిధులు ఇచ్చి శ్రీకారం చుట్టి రైతు రాబోయే యాసంగి పంట వేసే సమయానికి అందివచ్చే విధంగా పనులు చూసుకోవాలని అనడంతోనే సిస్టర్న్ నిర్మాణ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద కార్యానికి సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, దయాకర్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, తరిగొప్పుల ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్, నర్మెట ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బొత్తలపర్రె గ్రామ సర్పంచ్ భూక్య కమలరవి, ఇరుమల్ల బాలమని, అమీరిశెట్టి వీరేందర్, బెల్లంరాజు, తిరుపతి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూక్య జూంలాల్‌నాయక్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మణ్ తండాసర్పంచ్

*దేవరుప్పుల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలంలోని లక్ష్మణ్‌తండా గ్రామసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్, భూక్య సర్జన్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయనతోపాటు భూక్య వీరేష్‌నాయక్, వార్డుసభ్యులు భూక్య సుందర్‌నాయక్, టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూక్య మల్లేశ్‌నాయక్, యూత్ నాయకుడు భూక్య అనిల్‌నాయక్ వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఝాన్సీ రెడ్డి తెలిపారు.

## ఎర్రబెల్లి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

*కొడకండ్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



మండలంలోని మొండ్రాయి, బోడోనికుంటతండా, నీలిబండ తండా గ్రామాలలో శనివారం బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మండల ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాబోయే ఎన్నికలలో మంత్రి దయాకర్‌రావు గెలుపులో పార్టీ నాయకులు అందరు సమన్వయం చేసుకుని కలిసి పనిచేయాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండల, గ్రామపార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ ఇన్‌చార్జిలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గౌరవ వేతనం పెంచండి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



గౌరవ వేతనం పెంచాలని బచ్చన్నపేట మండలంలో పనిచేస్తున్న బీఎల్‌వోలు శనివారం బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షిని కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇచ్చే గౌరవ వేతనం పెంచాలని అదేవిధంగా ప్రతీ ఓటరు నమోదు ఆన్‌లైన్ చేయుటకు నూతన ట్యాబ్‌లు ఇప్పించగలరని అధికారులను కోరారు. కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్నటువంటి బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో రైతులు పండించిన ధాన్యం క్రయవిక్రయాలు చేయాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కేంద్రంగా రైతులు పండించిన అన్నిరకాల పంటలు క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందునాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్‌ను తెలంగాణ రైతుసంఘం ప్రతినిది బృందం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ పరిధిలో ఉన్నటువంటి మండలంలో రైతులు పండించిన అన్నిరకాల పంటలను మార్కెట్ కేంద్రంగా క్రయవిక్రయాలు చేపట్టడానికి తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్‌లో అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ అధికారులు చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రతినిధి బృందంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తిసోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతులు శంకరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరిన బీఎస్‌పీ నాయకులు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :*

డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర సమక్షంలో బీఎస్‌పీ నాయకులు కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలు, కాంగ్రెస్‌పార్టీలో చేరారు. శనివారం జరిగిన ఈకార్యక్రమంలో ఇందిర వారికి కాంగ్రెస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయుటకు ప్రతీ కార్యకర్త కృషిచేయాలని ఇందిర తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 15కిలోల గంజాయి పట్టివేత

-ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) : స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ బయట శుక్రవారం సాయంత్రం ఒకవ్యక్తి గంజాయితో ఉన్నాడని నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే స్థానిక పోలీసులు ఆ వ్యక్తితోపాటు 15కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టుకున్న వ్యక్తిని విచారించగా అతనిపేరు రాజ్‌కుమార్ కోల్ (21) మధ్యప్రదేశ్‌కు చెందిన అతను మహారాష్ట్రలోని పూణేలో ఒక జ్యూస్ కంపెనీలో పనిచేస్తున్నాడని, అతని యజమాని అయిన యూనిస్‌ఖాన్ ఇద్దరు వ్యక్తులను రాజ్‌కుమార్ కోల్‌కు పరిచయం చేసి వాళ్లపేర్లు చెప్పకుండా వాళ్లను మామ అని పిలవాలని వాళ్లతో ఒడిషా వెళ్లి గంజాయి తీసుకరమ్మని చెప్పడం జరిగిందన్నారు. ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చుననే దురాశతో రాజ్‌కుమార్ కోల్ ఆ ఇద్దరు వ్యక్తులతో ఒడిషా వెళ్లి దశరథ్



అనే వ్యక్తి దగ్గర 15కేజీల గంజాయి తీసుకుని వైజాగ్‌నుంచి షోలాపూర్ వెళ్లే కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరారు. మార్గమధ్యలో తనతోపాటు వచ్చిన ఇద్దరు మామ అనే వ్యక్తులు కనపడకపోవడంతో రాజ్‌కుమార్ కోల్ స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేస్టేషన్ వద్ద చైన్‌లాగి రైలు దిగాడు. ఎటువెళ్లాలో తెలియక అనుమానాస్పదంగా తిరుగుతున్న రాజ్‌కుమార్ కోల్‌ను పట్టుకుని తహసీల్దార్ తో పంచనామా జరిపి కేసునమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఏసీపీ వివరించారు. మిగిలిన నిందితులను త్వరలో పట్టుకుంటామని, ఈవిషయాన్ని రైల్వే పోలీసులకు తెలియచేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో చాకచక్యంగా పనిచేసిన సీఐ రాఘవేందర్, ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్, అనిల్, రవిప్రసాద్, ఉమార్, ఏఏవో సల్మాన్‌పాషా, సహకరించిన ఆర్పీఎఫ్ సీఐటీఎస్ఎన్ కృష్ణ, వారి టీంను ఏసీపీ అభినందించారు.

# పాలకుర్తి వార్త

## ఘనంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామివారి వారకళ్యాణం

చిల్పూర్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలం చిల్పూర్ గుట్టలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. స్వామివారి కళ్యాణంకు అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నులపండువగా వీక్షించారు. అనంతరం హన్మకొండ వాస్తవ్యులైన నల్లెల సోమేశ్వరరావు-కృష్ణవేణి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, రమేష్, రాజశేఖర్, వీరన్న, విశాల్, భక్తులు పాల్గొన్నారు.

## కూరగాయల అలంకరణలో గణనాథుడు

జఫర్‌గడ్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్యసంఘం కళ్యాణ మండపం హాలులో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని శనివారం కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవరాత్రి కార్యక్రమాలను పురస్కరించుకుని ప్రతీరోజు వినాయకున్ని వివిధ రూపాలలో అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గందె సోమన్న తెలిపారు. ఆరవ రోజు సందర్భంగా వినాయకున్ని రకరకాల కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అంచూరి యుగంధర్, బోనగిరి శ్రావణ్‌కుమార్, గందె సీతారాములు, మురళీ సుధీర్, అంచూరి కమల, మమత, దొడ్డ ఉమ, రిటైర్డ్ పోస్టుమాస్టర్ బెలిదె సీతారామయ్య, దాంశెట్టి రామయ్య, శ్రావ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దివ్యాంగుల పరామర్శ

పాలకుర్తి, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :



బమ్మెర గ్రామానికి చెందిన దివ్యాంగు డైన బొంకూరిఉప్పలయ్య తండ్రి ఐలయ్య ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబాన్ని శనివారం దివ్యాంగుల సంఘం నాయకులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌వీపీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడిగం ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, వీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నగేష్, దయన్న, దివ్యాంగుల సేవాసమితి పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు షీలా అంజయ్య, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, దిండిగాల వెంకన్న, కున్‌సోత్ రెడ్యానాయక్ పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

పాలకుర్తి, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) : మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామపార్టీ అధ్యక్షుడు చిలువేరు బాలరాజు, వార్డుసభ్యుడు కడుదూరి ప్రభాకర్ అన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఇంతవరకు ఎవరు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదని, కావాలని ప్రచారాలు చేస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి పనులపైన దృష్టిపెట్టి ప్రజలకు ఇచ్చే హామీలను నెరవేర్చుకుంటుపోవాలన్నారు. సమావేశంలో గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు భాస్కర్, కోశాధికారి సంగిరవి, నాయకులు చిలువేరు సంపత్, గోనె సోమయ్య పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధికి సహకరించాలి

-ఎంపీవో సుధీర్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :




గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామస్తులు సహకరించాలని ఎంపీవో సుధీర్‌కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని శివునిపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను లేవనెత్తారు. అనంతరం పలు అభివృద్ధి పనులపై సభలో తీర్మానం చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా సమస్యలుంటే వాటిని తమదృష్టికి తీసుకరావాలని ఆయన కోరారు. అదేవిధంగా సకాలంలో ఇంటిపన్ను, నల్లాపన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రంరాజు, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) : గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎంపీపీ మేకల వరలక్ష్మీ అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రశ్నోత్తర సమయంలో వ్యవసాయ అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి నివేదికను చదివి వినిపిస్తుండగా అశ్వరావుపల్లి సర్పంచ్ టి. సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎస్.దేవేందర్‌రెడ్డి మేకలగట్టు ఎంపీటీసీ భిక్షపతినాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యరూపాయల రుణమాఫీ ప్రకటించినప్పటికీ నేటికీ బ్యాంకు అధికారులు వ్యవసాయ అధికారులు మాఫీ వివరాలను తెలుపలేదని, బ్యాంకు అధికారులకు వద్దకు వెళ్లితే పొంతనలేని సమాధానం చెప్పుతున్నారని, ఇప్పటికైనా అధికారులు రుణమాఫీకి సంబంధించిన పేర్లను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నోటీసుబోర్డుపై అంటించాలని డిమాండ్‌చేశారు.



బాంజీపేట ఎంపీటీసీ రచ్చ సోమనాథ్ గ్రామంలో ఎల్టిలైన్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని, మరికొన్ని కాలనీలలో విద్యుత్‌స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సభదృష్టికి తీసుకవచ్చారు. దీంతో కరెంట్ ఏఈ రాహుల్ కల్పించుకుని మిడిల్‌పోల్స్ మాత్రమే వేయడం జరుగుతుందని, కొత్తగా విద్యుత్ స్తంభాలు కావాలంటే జీపీ నుంచి డీడీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మండలకేంద్రమైన రఘునాథపల్లి నుంచి కంచనపల్లికి వెళ్లేదొడ్డు నీరు నిల్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్ ఆర్ అండ్ బి ఏఈ శ్రీశైలంను నిలదీయగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలుపడంతో సభ్యులు శాంతించారు. అదేవిధంగా మండల కేంద్రంలో బతుకమ్మలు ఆడే ప్రదేశంలో గుంతలమయంగా మారిందని అన్నారు. అధికారులు మట్టికి అనుమతి ఇవ్వాలని కోరడంతో ఎంపీపీ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో సభ ముగిసింది. సభలో ఎంపీడీవో హసీం, తహసీల్దార్ యుగంధర్, వైస్ ఎంపీపీగుగులోతు రంగమ్మ, ఏఈలు లక్ష్మీపతి, ఏపీఎం సారయ్య, సర్పంచ్‌లు ముప్పిడి శ్రీధర్, గుడి రామ్‌రెడ్డి, ఎంపీటీసీలు బానోతు భిక్షపతినాయక్, అల్లిబిల్లి కృష్ణ, తూడి విజయ, పశువైద్యాధికారి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రైతువేదిక స్థలంపై బిజెపి పట్టణాధ్యక్షుని కన్ను

**ఐదోవార్డులో అడ్డగోలుగా అక్రమణల పర్వం**

**జిఓ 76 అడ్డుపెట్టుకుని ఇంటిస్థలానికి దరఖాస్తు**

**బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



*కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)*

కొత్తగూడెం మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డులో ప్రభుత్వ రైతు వేదిక స్థలాన్ని కాజేసేందుకు బిజెపి పట్టణ అధ్యక్షుడు ప్రయత్నం చేస్తున్నాడని బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. కొత్తగూడెం మున్సి పాలిటీ పరిధిలోని ఐదో వార్డు గంగ హుస్సేన్ బస్తీలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంగా చెప్పబడిన రైతు వేదికను నిర్మించిన చోటనే 2820 గజాలు స్థలం తమదేనంటూ బిజెపి పట్టణాధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు జీఓ నెంబర్ 76ను అడ్డం పెట్టుకుని ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. 2019లో ఈ తంతగం జరిగిందని, అప్పటి కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీ ఈ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి నిర్మాణాలు కూల్చి వేశారని తెలిపారు. కొంతమంది మున్సిపల్, రెవెన్యూ అధికారులు కలెక్టర్ కూల్చివేసిన ప్రదేశంలో ఇంటి నెంబర్లు రద్దు చేయాల్సి ఉండగా అక్రమార్కులు ఇచ్చే అవినీతి సొమ్ము తీసుకుని అదే ఇంటినెంబర్లు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ అదే స్థలంలో ఈ ఏడాది జూన్‌లో జీఓ 76ను అడ్డంపెట్టుకుని బిజెపి పట్టణాధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, ఆయన భార్య, బంధువులు, అనుచరులు, 2820 గజాల ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు యత్నాలు ప్రారంభించారని అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో వార్డుల వారీగా ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారనే వివరాలను ఆయా వార్డుల పరిధిలో పొందు పరచాలని డిమాండ్ చేశారు. ఈ జిఓ అడ్డు పెట్టుకుని ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు, బడా కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాలు కాజేందుకు కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు. 2019లో కలెక్టర్ ప్రభుత్వ స్థలంగా ప్రకటిస్తే 2023లో ప్రయివేటు స్థలంగా ఎలా మారిందో మున్సిపల్, రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, అసెంబ్లీ చేరిక కమిటీ ఛైర్మన్‌గుడివాడ రాజేందర్, అసెంబ్లీ అధ్యక్షులు నాగుల రవికుమార్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి ఆద్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

*భూపాలపల్లి, సెప్టెంబర్23, (ప్రభాతవార్త)*



స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పక్కన గల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్‌లో మున్సిపాలిటి చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ , కమిషనర్ అనిల్‌కుమార్ ఆద్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 02 వరకు జరిగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి, సెప్టెంబర్23, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి ఏరియా కేటికే 1వ గని టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ కొచ్చెర్ల రవికుమార్ కుమారుడు రాజ్‌కు మార్ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణా రెడ్డి, జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## పరీక్షలు చేసి ఫలితాలు ఆపుతున్నారు

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్23, (ప్రభాతవార్త)*

సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియా ఆసుపత్రి, డిస్పెన్సరీలలో వార్డ్ అసిస్టెంట్ పరీక్షలు నిర్వహించి ఫలితాలను ప్రకటించటంలో యాజమాన్యం జాప్యం చేస్తున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణి వ్యాప్తంగా ఆసుపత్రి, డిస్పెన్సరీలలో పనిచేసే అంతర్గత ఉద్యోగులతో దాదాపు 150 మందిని వార్డ్ అసిస్టెంట్ ట్రైనీలుగా నియమించటం కోసం గత నెల ఆగస్టు 11న పరీక్షలను నిర్వహించటం జరిగిందన్నారు. పరీక్ష నిర్వహించి నెల రోజులు దాటుతున్నా పరీక్షలు రాసిన వారికి ఫలితాలు ప్రకటించనందున అభ్యర్థులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సింగరేణి యాజమాన్యం సత్వరమే స్పందించి పదోన్నతి ఫలితాలను విడుదల చేయాలని కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బేజాడి బీరప్ప

*బచ్చన్నపేట, సెప్టెంబరు 23 (ప్రభాతవార్త) :*

మండలంలోని లింగంపల్లి, సాల్వాపూర్ గ్రామాలలో బీజేపీజిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప వినాయక మండపాల వద్దకు వెళ్లి విఘ్నేశ్వరుని దర్శనం చేసుకుని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం సాల్వాపూర్ గ్రామంలో పబ్బోజు శ్రీహరిచారి ఆధ్వర్యంలోజరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బూత్ అధ్యక్షులు చీర్ల మల్లేశ్, గర్దాస్ భాస్కర్, చీర్ల కృష్ణ, కనకయ్య, రాజు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## 25న 800 మంది పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ

**కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా**

*కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)*



ఈనెల 25న సుమారు 800 మందిపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తామని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. పాత కొత్తగూడెంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పక్కన గల 28 ఎకరాల స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఒక్కొక్కరికి 75 గజాల స్థలాన్ని ఇవ్వగలమని, సుమారు 8 లక్షల విలువ ఉంటుందని తెలిపారు. ఈ 28 ఎకరాల్లో అధికారులు యుద్ధప్రాతిదికన లేఅవుట్ చేసి మార్కింగ్ ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం ఉదయం 9 గంటలకు కొత్తగూడెం క్లబ్‌కు రావాలని వనమా విజ్ఞప్తి చేశారు. ఇంకా ఇండ్లు లేని పేదలకు కూడా త్వరలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తామని తెలిపారు. వనమా వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు సుజాత, పరమేష్ యాదవ్, కోలాపురి ధర్మరాజు, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఎ. రజాక్, విజయకుమార్, నాగరాజు, పురుషోత్తం, ఎంఆర్ఎ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రఘు, జెపిఓ ప్రభాకర్, డిఇ రవి, ఎఇ రాము, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ అభయహస్తం

*చండ్రుగొండ, సెప్టెంబర్23, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభయ హస్తం ఆరు గ్యారంటీ కార్డులపై గడపగడపు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, టిపిసిసిప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దారం గోవిందరెడ్డి, మండల నాయకులు నల్లమోతు రమణ, సాబీర్ హుస్సేన్, మాజీ ఎంపిపి గుగులోత్ బాబు, పొన్నెబోయిన భిక్షమయ్య, తుమ్మలపల్లి సురేష్, నర్సింహారావు, కృపాకర్, ఉప సర్పంచ్ దారావత్ రామారావు, మాజీ సర్పచర్ ఇస్లావత్ రుక్మిణి, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు బీముడు నాయక్, ఆటో యూనియన్ నాయకులు మదార్ సాహెబ్, మండల బిసి సెల్ నాయకులు అంతోటి రామకృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొర్రా సురేస్, సర్పంచ్ పద్దం వినోద్, మండలనాయకులు రామారావు, కోటేశ్వరరావు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల పూజలు చేసిన డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త)*



డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శనివారం పలు చోట్ల వినాయక మండపాల వద్ద పూజలు నిర్వహించారు. అన్నదానాల్లో పాల్గొన్నారు. పాత పాల్వంచ నాయుడుపేటలో శనివారం నిర్వహించిన నిమజ్జనం కార్యక్రమంలో వినాయకుని విగ్రహాన్ని పాత పాల్వంచ వీధుల్లో ఊరేగించారు. అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని కొత్వాల అన్నారు. పాల్వంచ బొల్లోరిగూడెంలోని రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో శనివారం అన్నదానంలో పాల్గొన్నారు. కెసిపి రోడ్‌లో సబ్‌స్టేషన్ వద్ద బిఆర్ఎస్ యూత్ ఏర్పాటు చేసిన మండపంలో కొత్వాల దంపతులు పూజలు చేశారు. జ్యోతినగర్ కనకదుర్గమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో కొత్వాల దంపతులు పూజలు చేశారు. పాత పాల్వంచ గడియకట్టలో ఎంబి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండలంలో, పాత పాల్వంచ బస్టాండ్ మండపంలో కొత్వాల దంపతులు పాల్గొన్నారు.పాల్వంచ రాంనగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కొత్వాల దంపతులు పాల్గొని పూజలు చేశారు.

## సంస్కృతీ సాంప్రదాయాల్లో ప్రపంచ దేశాలకు ఆదర్శం

*కొత్తగూడెం టౌన్ (ప్రభాతవార్త) :*

భారతీ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఇది పౌరులుగా మనం గర్వించదగిన విషయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా కమిటీల ఆహ్వానం మేరకు ఆయన పట్టణం, పరిసర ప్రాంతాల్లోని పలు మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతకు, సోదర భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా కలిసి మెలిసి పండుగలు చేసుకోవడం మన ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆయనను శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా, నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యాశ్రీనివాస్ యాండ్ర మహేష్, బాగం మహేశ్వరరావు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి జాతిని ఆదివాసులు అర్ధంచేసుకోవాలి



మహబూబాబాద్ టౌన్, , ప్రభాతవార్త

లంబాడి జాతిని ఆదివాసులు రాజ్యాంగ పరంగా, సమాజ పరంగా అర్థం చేసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో 300సం వత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో లంబాడిలు స్థిరనివాసులుగా ఉంటున్నారన్నారు. అందుకు తగిన ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. సేవాలాల్ మహరాజ్ స్వస్థలం అనంతపురం జిల్లాలో ఉందన్నారు. హైద్రాబాద్ గొల్కొండ కోటలో బంజారాగేట్ బంజారాహిల్స్ రెవెన్యూ రికార్డుల్లో కాగ్రా పాణిలు ఆధారాలతో ఉన్నాయన్నారు. భారత రాజ్యాంగం అధికరణ 342(1)ప్రకారం షెడ్యూల్ తెగ ఉత్తర్వు 1950ను రాజ్యాంగంలో ప్రచురించి 1976సెప్టెంబర్20న ఆర్‌బిఐ క్యాబినెట్ ఆమోదం పొంది లంబా డీలను, సుగాలీలను, బంజారాలను ఎస్.టిలుగా గుర్తించి గిరిజన తెగలకు కావాల్సిన గుర్తింపు కోసం 342అధికరణను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక భాష, వేషాధారణ, అడవుల్లో జీవించడం, వెనుకబాటుతనం, ఆదిమ జాతి లక్షణాలు, ప్రత్యేక సంస్కృతి కలిగిన జాతి లక్షణాలు ఉండడం ద్వారా రాజ్యాంగబద్ధంగా ఎస్.టిలుగా గుర్తింప బడ్డామన్నారు. కొంతమంది ఆదివాసి నాయకులు ఎమ్మెల్యే, ఎంపిలుగా చలామణి అయి తమ స్వార్థ రాజకీయాల కోసం దశాబ్దాల నుండి సోదరులుగా జీవిస్తున్న మనల్ని విడదీయడానికి చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డాడు. రాజ్యాంగపరంగా కల్పించబడిన హక్కులు 1/70 5వ షెడ్యుల్, 6వ షెడ్యుల్‌లో 3వ జీవోలను కాపాడడంలో చట్టసభల్లో వీరు పూర్తిగా విఫలమయ్యారన్నారు. దీనిని ఆదివాసి సోదరులందరు గమనించాలన్నారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు గుగులోతు వెంకట్‌నాయక్, తెజావత్ శంకర్‌నాయక్, నరేష్‌నాయక్, వీరబాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు పథకాలతో సొంత ఏజెండాను రూపొందించిన భూపాల్‌నాయక్

## యువతకు భరోసా కల్పిస్తాం..

మరిపెడ, సెప్టెంబర్23, ప్రభాతవార్త



చదువుకున్న యువతీయువకులలో భవిష్యత్తుకు భరోసా కల్పిస్తామని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు నానావత్ భూపాల్‌నాయక్ అన్నారు. శనివారం భార్గవ్ ఫంక్షన్ హాలులో జర్నలిస్టులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గం 40ఏళ్లుగా యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఈ ప్రాంత పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. నియోజకవర్గంలో సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి సుమారు 200మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. దశాబ్ధికాలంలో పెండింగ్‌లో ఉన్న ఇంటర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఆయిల్‌ఫామ్ ఫ్లాంట్‌ను ఏర్పాటు చేసి రైతులకు లబ్ధి చేకూరుస్తామన్నారు. ఈ రోజు నుండి 15రోజులలోపు ప్రతి మండలానికి ఒక ఆరోగ్య కేంద్రంతో పాటు సాఫ్ట్ వేర్ కంపెనీని ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు గిడ్డంగుల్లో పంటను నిల్వ చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తానన్నారు. ఓటర్లకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. ఈ పనులన్నింటిని చేయకపోతే రాబోయే ఎన్నికల్లో మీవద్దకు వచ్చి ఓట్లు అడుగనని ఖరాకండిగా చెప్పారు. మీరు రూ.500, 1000లకే ఓటును అమ్ముకొని ఐదు సంవత్సరాలు బానిసలుగా ఉండోద్దన్నారు. నన్ను ఎవరూ తీసుకరాలేదని నేను నా సొంత భూమిలో తోటలకు పనికొచ్చేవారి కష్టసుఖాలు చెప్పుకుంటే చలించి నేను ప్రతి గ్రామం తిరిగి ఏవరికి ఏఏ సమస్యలు ఉన్నాయోనని తెలుసుకొని నా వల్ల అయ్యే వరకు కృషిచేస్తున్నానని అన్నారు. ఇటీవలే కొంతమంది విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. మనం పుట్టినప్పుడు ఏం తెలేదు చనిపోయేటప్పుడు కూడా ఏం తీసుకెళ్లమని, మనం ఏం చేశామని ప్రజలు గుర్తుపెట్టుకుండే విధంగా నేను నియోజకవర్గాన్ని ఒక రోల్‌మోడల్‌గా తయారు చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలకేంద్రంలో ఒక వ్యక్తిని ఏర్పాటు చేసి గ్రౌండ్‌లేవల్‌లో ఏఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకునే విధంగా ఒక పథకం ప్రకారం ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తున్నానన్నారు. నేను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాకు టికెట్ ఇవ్వని పక్షంలో తప్పకుండా డొర్నకల్ నియోజకవర్గంలో బరిలో ఉంటానని తెలిపారు.

# గిరిజనుల భూముల జోలికోస్తే సహించం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్23, ప్రభాతవార్త

గిరిజనుల భూముల జోలికోస్తే సహించేది లేదని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్ననాయక్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటి పరిధిలోని మంగళికాలనీలో సర్వే నెంబర్437 పూర్వికుల నుండి బోడ వెంకన్న అనే గిరిజనుడి కుటుంబం పేర పట్టా రిజిస్ట్రేషన్ అయి ఉందన్నారు. అతను బ్రతుకుదెరువు కోసం కొత్తగూడెం వెళ్లగా ఆదే అదునుగా భావించిన కొంతమంది భూకబ్జాదారులు జెసిబిల సహాయంతో అట్టిభూమిని చదును చేసి విక్రయించే పన్నాగం పన్నుతున్నారని ఆరోపించాడు. విషయం తెలుసుకొని అక్కడకు చేరుకొని ఇదేంటని ప్రశ్నించగా అతనిపై తిరిగి అక్రమకేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. రాజకీయ అండదండలతో ఇదంత నడుస్తుందని ఆరోపించారు. ఇంతా జరుగుతుంటే రెవెన్యూ వ్యవస్థ చూసిచూడనట్టు వ్యవహరిస్తుందన్నారు. ఇట్టి విషయంపై త్వరలో గ్రీవెన్స్ సెల్ జిల్లా



కలెక్టర్‌ను ఆధారాలతో సహా కలుస్తామని అన్నారు. ఇట్టి పనులను వెంటనే ఆపకపోతే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ మోతీలాల్, బానోత్ హన్మనాయక్, గుగులోతు నందులాల్‌నాయక్, రాంబాబునాయక్, బాలునాయక్, సురేష్‌నాయక్, బాలాజీనాయక్, బోడ సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


గార్ల, సెప్టెంబర్23 ప్రభాతవార్త:

అనారోగ్యంతో మరణించిన, డెంగ్యూ జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించి 9నెలల పాప కుటుంబాలను ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ శనివారం ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, మండల బిఆర్ఎస్ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల నాయకులతో కలిసి పరామర్శించారు. బయ్యారం మండల సొసైటిడైరక్టర్ జూలకంటి సీతారామరెడ్డి సతిమణి శ్రీదేవి అనారోగ్యంతో బాధపడుతు మరణించగా మండల పరిధి సీతంపేటంలోని సొంతనివాసంలో, డెంగ్యూ జ్వరంసోకి హైదరబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించిన 9నెలల పాప దుబ్బగూడెం గ్రామంలోని సొంతనివాసంలో ఆమె సందర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారి కుటుంబాలకు తమ సానుభూతి సంతాపాన్ని తెలిపి ధైర్యంగా ఉండాలని సూచించి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, మండల ప్రధాన కార్యదర్శి లింగాలుమేష్, రైతుబంధు సమితి మండల అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటిసిల మండలఫోరం అద్యక్షులు శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, ఉపాద్యాక్షులు బుడిగ మురళి, ముల్కనూరు ఉపసర్పంచ్ సలీం, నాయకులు వెనిగళ్ళ వెంకటేశ్వర్లు, కోట ఉత్తరయ్య, ఈర్యనాయక్, తదితరులున్నారు.

# నిరుపేద కుటుంబాల సేవయే లక్ష్యంగా నిరంతర కృషి

గార్ల, సెప్టెంబర్23 ప్రభాతవార్త:

ఇల్లందు నియోజకవర్గ పరిధిలో ఆర్ధికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబాల పిల్లలకు విద్యకు ప్రోత్సహించడమే కాక ఆర్ధికంగా చేయూత అందిస్తు ప్రజాసేవయే లక్ష్యంగా నిరంతరం కృషి చేయనున్నట్లు మండల పరిధి పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ మాజి అధికారి గంగావత్ రాంసింగ్‌నాయక్ అన్నారు. శనివారం కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతు నేటి సమాజంలో తీరకలేక ఉపాదియే లక్ష్యంగా బిజిగా ఉంటున్న కంప్యూటర్ యుగంలో పక్కింటి వారిని, తనసొంత కుటుంబం సైతం ఆపదంలో ఉన్నా పట్టించుకునే తీరకలేకుండా పోయిందన్నారు. ఎటువంటి రాజకీయ అపేక్షలేకుండా ప్రజాసేవయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని, పెద్ద,చిన్నకిష్టాపురం గ్రామాలతో పాటు మండల పరిధి పలు గ్రామాలలోని పలు కుటుంబాలకు ఆర్థిక చేయుత, విద్య,వైద్యం కల్పించడం, దేవాలయాల నిర్మాణాలకు ఆర్ధికంగా సహకారం, కామేపల్లి మండల గోవింద్రాల గ్రామంలో పలు కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో ఎటువంటి రాజకీయ లాభాపేక్షతో ముందుకు రావడం లేదని ఆయన స్పష్టం చేశారు. నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు అవకాశం వస్తున్నందుకు అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈకార్యక్రమంలో దాసరిబాబు, జగదీష్, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# నలంద కళాశాలలో రక్తదాన శిబిరం

మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్) సెప్టెంబరు 23 ప్రభాతవార్త:



జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రి కాలేజిలో ఎన్ఎస్ఎస్ ,జిల్లాప్రభుత్వ వైద్యకళాశాల అద్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా నలంద కళాశాల ప్రిన్స్‌పాల్ వై కృష్ణప్రసాద్ మాట్లాడు రక్తదానం అవయదానంవల్ల అపదలో ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని పరోక్షంగా అదుకున్నట్లే అని అన్నారు. ఈ వైద్యశిబిరంకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాశాల అసోషియేషన్ ప్రొఫెషర్‌డాక్టర్ సతీష్,మాజీ వార్డుకౌన్సిలర్ డోలి లింగబాబు,జూనియర్ కాలేజి ప్రిన్స్‌పాల్ గట్ల శ్రీపాల్‌రెడ్డి, అద్యాపకులు యిడిపాషా,వైస్ ప్రిన్స్‌పాల్ కె శంకర్, కృష్ణారావు, ముత్తయ్య,రమేష్,ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రొగ్రానఅఫీసర్ కె ప్రసాద్ సిహెచ్‌ప్రసాద్ వెంకన్న అక్బర్,కిరణ్,అరుణ,నాసర్‌లు పాల్గోన్నారు. 50మంది విద్యార్ది విద్యార్ధులు రక్తదానం చేశారు.

# సకాలంలో డబ్బులు చెల్లించాలి

మరిపెడ, సెప్టెంబర్23, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిలోని 465సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మించుకొని 59జీవో ప్రకారం క్రమబద్దీకరణ కొరకు ధరఖాస్తు చేసిన వారు ప్రభుత్వం నిర్దేశించిన రుసం సకాలంలో చెల్లించి హక్కుపత్రాలు పొందాలని ఆర్డివో నర్సింహరావు అన్నారు. శనివారం గత రెండు రోజులుగా 59జీవో క్రింద క్రమబద్దీకరణ కోసం ధరకాస్తు చేసుకున్న సుమారు 30మంది ఇండ్లకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. ఇండ్ల క్రమబద్దీకరణకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుంను తప్పకుండా చెల్లించాలన్నారు. డబ్బులు చెల్లించని పక్షంలో అక్రమంగా నిర్మించుకున్న ఇండ్లను జెసిబి సహాయంతో తొలగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మహబూబాబాద్‌లో ప్రభుత్వ భూమిలో నిర్మించుకున్న ఇండ్లను తొలగించడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో తహశీల్దారు సైదులు, ఆర్.ఐ భూక్య నందనాయక్, జూనియర్ అసిస్టెంట్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళబిల్లుపై పోరాటం హర్షణీయం

మహబూబాబాద్, సెప్టెంబర్23, ప్రభాతవార్త



చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్‌లు కల్పించాలని మహిళబిల్లుకై ఎమ్మెల్సీ కవిత పోరాడిన తీరు హర్షణీయం అని మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. శనివారం ఎమ్మెల్సీ కవితను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత పెద్దఎత్తున ఆందోళనకు దిగడం ద్వారానే మహిళ బిల్లుకు మార్గం సుగమం అయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలందరు రుణపడి ఉంటారన్నారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# చదువుకునే పిల్లలకు ఉజ్వల భవిష్యత్

మరిపెడ, సెప్టెంబర్23, ప్రభాతవార్త



పిల్లలకు ఉన్నతమైన చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్ఎష్ ప్లాజా గణేష్ నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు సునిత సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్య మండపం వద్ద సరస్వతి పూజను ప్రారంభించారు. చిన్న వయస్సునుండే పిల్లలు చదువుల్లో రాణించాలన్నారు. అప్పుడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వి.కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్, డి.వెంకన్న, సురేష్, కరుణాకర్‌రెడ్డి, రాంబాబు, యాదగిరి, సత్యనారాయణ, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, యాదయ్య, సల్మాన్, భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాన్ని అమలు చేయాలి : మాలమహానాడు

నెల్లికుదురు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



అంగన్‌వాడీలుగా విధులు నిర్వర్తిస్తున్న కార్యకర్తలు, ఆయాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనం అమలు చేయాలని జాతీయ మాలమహానాడు పోలిట్‌బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గత 13రోజులుగా అంగన్‌వాడీలకు జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్‌తో కలిసి మాట్లాడుతూ.....చాలీచాలని వేతనంతో ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్బీనీలు, బాలింతలు, చిన్నారులకు అందచేస్తు సేవలందిస్తున్నా అంగన్‌వాడీలకు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బూర్గుల రజినికుమార్, నేతలు బాణాల సంజీవ, బొడ్డు రమేష్, గార అనీల్, అంగన్‌వాడి కార్యకర్తలు, అయాలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ నిమజ్జనం

నెల్లికుదురు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



దండాలయ్య ఉండ్రాలయ్య అంటూ గణపతిని పూజించిన భక్తశ్రేణి వినాయకున్ని నిలబెట్టిన రోజునుండి విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్దలతో హోరెత్తిస్తూ, బజనలు జరిపిన భక్తులు శనివారం అదే గణపతికి బైబై చెప్పడంతో కూడిన నిమజ్జనం కొనసాగింది. కాగ మండల కేంద్రంలోని పాపన్న విగ్రహం ఆవరణంలో ఫోటో అసోసియేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్యకు ఐదు రోజులు పూజలు చేసిన భక్తులు విడ్కోలు పలికే సందర్భాలల్లో కొందరు డిజేలతో హోరెత్తిస్తుండగా, మండలంలోని వివిద గ్రామాల్లో డిజె చుప్పుల్లతోపాటు సంప్రదాయ బద్దంగా నిమజ్జనానికై ఏర్పాట్లు చేసుకోగా, బజనలు చప్పట్లతో అయా గ్రామాల్లోని చెరువుల్లోని నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు. అధ్యక్షులు కడారి వెంకటరమణ, ఉపాద్యక్షులు బొమ్మనబోయిన శ్రీకాంత్, కోశాధికారి నాగేంద్రప్రసాద్, గౌరవ అధ్యక్షులు అండెం శ్రీధర్, నరేష్, వెంకన్న, విశ్వనాద్, హరీష్, డానియల్, నెహ్రు, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరికలు

పెద్దవంగర, సెప్టెంబర్23, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరగూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు దుంపల వేణు, షరీఫ్‌ఉద్దీన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన జిలుకర సైదులు, వెంకటరమణ, బ్రహ్మయ్య, దేవేందర్, అవుతాపురం గ్రామం నుండి వైస్ ఎంపిపి కల్పన రాజు ఆధ్వర్యంలో కోట సురేష్, నానబాల సాంబరాజు, సాయిబాను, సతీష్, అశోక్‌కుమార్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పించి వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పలయ్య, ధర్మపాల్, సోమయ్య, ఈశ్వర్, పాశం రమేష్, పరుశురాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

పెద్దవంగర, సెప్టెంబర్23, ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి వినాయక యూత్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం మహాఅన్నదానం నిర్వహించారు. నేషనల్ హ్యూమన్‌రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, మల్లేష్, ఉపేందర్, అనిల్‌కుమార్, రమేష్, బీరన్న, రమేష్, స్వర్గం రమేష్, అఖిల్, ప్రశాంత్, శోభన్‌బాబు, రామ్‌చరణ్, అహల్య, అరుణ, జ్యోతి, అనూష, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో క్రీడలకు ప్రాధాన్యం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త




సిఎం కేసీఆర్ పాలనలోనే క్రీడలకు ప్రాధాన్యం దక్కుతుందని జెడ్పిఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 67వ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలను వారు ప్రారంభించారు. ఎస్‌జిఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జినుగ సురేందర్‌రెడ్డి, భూసాని రాము, చెడుపల్లి ఐలయ్య, కొమ్ము రాజేందర్, విజయ్‌చందర్, లక్ష్మినారాయణ, కట్ట శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, నాగయ్య, సతీష్, రాజేందర్, రవికుమార్, బిక్షపతి, శంకర్, చందర్, సునిల్, వీరభద్రం, నాగేశ్వర్, రమ, జ్యోతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వరుని మండపం వద్ద అన్నదానం

అశ్వాపురం, సెప్టెంబర్23, ప్రభాతవార్త.

మండలపరిధిలోని తురుములతండాలో ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వరునికి శనివారం మండల బీఆర్ఎస్ నాయకులు గణేష్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, అశ్వాపురం ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్, మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఎం.డి జిలాని, చుంచు రామ్మూర్తి, జూపల్లి కిరణ్, మడిపల్లి రమేష్, మామిడాల శివ, రాయపూడి అశోక్, కాలవ విజయ్, నరేష్, ఆలయ కమిటిసభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గణపతి వేడుకల్లో మండల డీలర్లు

నెల్లికుదురు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ క్యాంఫ్ కార్యాలయం మహబాద్‌లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రోత్సవాల్లో బాగంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మండలానికి చెందిన రేషన్‌డీలర్లు పాల్గొన్నట్లు సంఘం మండల అధ్యక్షులు రాజేష్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మితో తమ డీలర్ల సమస్యలను తెలుపుకున్నామని, అదే విధంగా జిల్లా కేంద్రంతోపాటు మండలంలో రేషన్‌డీలర్ల కమ్యునిటీహాల్ ఏర్పాటుకు కృషిచేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు వెన్నెల, బాదం ఉప్పలయ్య, మద్ది బుజ్జమ్మవెంకటేశ్వర్లు, మంద మహేష్, రమశ్రీనివాస్, కత్తుల గిరిజవెంకన్న, సోమ మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

నెల్లికుదురు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ఇటీవల జిల్లా బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షునిగా ఎన్నికైన మండలంలోని పార్వతమ్మగూడెంనకు చెందిన ఎదెళ్ళ యాదవరెడ్డికి స్థానిక విశ్రాంతి భవనంలో నెల్లికుదురు గ్రామశాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీలో పదవులు ముఖ్యం కాదని, పార్టీలో కష్టపడే ప్రతివారిని పార్టీ గుర్తిసుందన్నారు. తాను పార్టీకి చేసిన కార్యక్రమాలే నేడు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. రాబోవు రోజులు ఎన్నికలైనందున ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, పార్టీ ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి గడపగడపకు తీసుకెళ్ళాల్సి న బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు నాకు నన్మాన కార్యక్రమం చేపట్టిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, వార్డు సభ్యులు రవి, రంగస్వామి, ఆకుల కోంరయ్య, నర్స య్య, మౌలాన, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలి

పెద్దవరంగ, సెప్టెంబర్23, ప్రభాతవార్త



అంగన్వాడీ సెంటర్‌లలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలను వెంటనే రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించి కనీస వేతనాన్ని అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవదిక సమ్మె శనివారానికి 13రోజులు అయింది. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్‌లను ఇప్పటికైనా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప, మంజుల, ఝాన్సీ, యాకలక్ష్మి, సరళ, ఆండాలు, శోభ, సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నిరోధానికి నివారణ చర్యలే ప్రధానం

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

ఈ సీజన్‌లో ప్రతి ఒక్కరిని వణికిస్తున్న మాట 'డెంగ్యూ'. సాధారణ జ్వరంతో ప్రారంభమై పలు లక్షణాలతో హై ఫీవర్ కింద మారి ప్రాణాంతంగా మారుతున్న డెంగ్యూ నేడు పట్టణాలు, పల్లెల్లో ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ జ్వరం బారిన పడినవారు చికిత్స పొందుతూనే మృత్యువాత పడుతున్న వార్తలు ప్రతి రోజు ఎక్కడో ఒకచోట వింటూనే ఉన్నాం. అయితే ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే డెంగ్యూ బారిన పడే ప్రమాదం నుండి తప్పించుకోవచ్చని వైద్యులు చెపుతున్నారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కూడా అంటున్నారు. పగటిపూట మాత్రమే కుట్టే ఏడిస్ అనే ఒకరకం దోమ నుండి వ్యాప్తి చెందే వైరస్ కారణంగా ఈ డెంగ్యూ బారిన పడతారు. ఈ రకం దోమలు ఉత్పత్తి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించగలిగితే ఎలాంటి ప్రమాదం ఉండదంటున్నారు వైద్యులు. డెంగ్యూ జ్వరం బారిన పడిని వారిలో కనిపించే లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, నివారణ చర్యల గురించి మండలంలోని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ యమున 'ప్రభాతవార్త' కు వివరించారు.



డెంగ్యూ లక్షణాల్లో ఆకస్మిక అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక భాగంలో నొప్పి, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట, వికారం, వాంతులు, చర్మంపై దుద్దుర్లు ఏర్పడతాయని, వీటిని గుర్తించి తగిన వైద్యం చేయించుకుంటే డెంగ్యూ నుండి బయట పడవచ్చని తెలిపారు. జ్వరం వచ్చిన తర్వాత రెండు నుండి ఐదు రోజుల వరకు ఈ లక్షణాలు కనిపిస్తాయని, ఆ తర్వాత ముక్కులు, చిగుళ్ల నుండి స్వల్ప రక్తస్రావం ఏర్పడుతుందని వైద్యాధికారి తెలిపారు. ఇలాంటి లక్షణాలతో కూడిన జ్వరంతో భాధపడుతున్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించి వారి సూచనల మేరకు డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. డెంగ్యూ నిర్ధారణ కొరకు పూర్తి రక్త గణన (సిబిపి/సిబిసి), ప్లేట్‌లెంట్ల కౌంట్, ఆర్బీసి కౌంట్, ఐజిజి, ఐజిఎం టెస్టులు చేయించ ుకోవాల్సి ఉంటుందన్నారు. డెంగ్యూ బారిన పడి ఆందోళన చెందేంత వరకు రాకుండానే జాగ్రత్తలు పాటించడం ద్వారా దానిని నిరోధించవచ్చని, ఇందుకొరకు ఇంటి పరిసరాల్లో వాడకపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. డెంగ్యూ కారక దోమలు ఉత్పత్తి కాకుండా ఇది నివారిస్తుందన్నారు. కొబ్బరి తీసి పడేసిన చిప్పలు, పాత కూలర్లు, టైర్లు, వాడని పాత్రలు తదితరాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని వైద్యాధికారిణి యమున తెలిపారు. డెంగ్యూ గురించి ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని ముందు జాగ్రత్త చర్యలు పాటిస్తే సరిపోతుందని, అదేవిధంగా జ్వరం బారిన పడిన వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలని అన్నారు.

# దొరవారితిమ్మాపురంలో బ్యాంకు సదస్సు

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గిరిజన గ్రామంలో శనివారం గూడూరు యూనియన్ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. పంట రుణాల మాఫీ, బ్యాంకుకు సంబంధించిన ఇతర సేవల గురించి ప్రజలకు వివరించే లక్ష్యంతో కొన్ని రోజులుగా గ్రామ గ్రామన యూనియన్‌బ్యాంకు అధికారులు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం బ్యాంకు సెలవుదినం అయినప్పటికీ మారుమూల ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురంకు తరలివెళ్లిన బ్యాంకు అధికారులు, సిబ్బంది అక్కడ అవగాహన



సదస్సు నిర్వహించారు. దొరవారితిమ్మాపురంతో పాటు నేలవంచ గ్రామానికి చెందిన రైతులు కూడా పాల్గొన్న ఈ సదస్సులో మేనేజర్ బన్సిలాల్ మాట్లాడుతూ పూర్తిగా రవాణా సౌకర్యంలేని ఏజెన్సీ గ్రామాల్లో మీ గ్రామంలో మీ బ్యాంకు సేవలు అనే నినాదంతో సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పోడు భూములకు హక్కు పత్రాలు పొందిన రైతులందరికీ పంట రుణాలు ఇస్తామని, మహిళా సాధికారిత కొరకు ఒకో పొదుపు సంఘానికి రూ.లక్ష నుండి రూ.20 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. నేటి డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఆర్థిక లావాదేవీలు బ్యాంకుతో ముడిపడి ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతా తెరిచి బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు పొందిన వారు సరైన గడువులో వాటిని బ్యాంకుకు తిరిగి చెల్లించాలని, అలాంటప్పుడే బ్యాంకు ద్వారా రెట్టింపు సేవలు పొందే అవకాశం ఉంటుంద న్నారు. ఈ రెండు గ్రామాల రైతుల నుండి రుణాల కొరకు 250 ధరకాస్తులు అందినట్లు మేనేజర్ తెలిపారు. ఈ సదస్సులో మట్టెవాడ సర్పంచ్ ఈసం సంధ్య, గ్రామస్తులు ప్రభాకర్, రమేష్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## తుడుందెబ్బ మండల కార్యవర్గ ఎన్నిక





**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

తుడుందెబ్బ మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరిపినట్లు జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య ప్రకటించారు. మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన లింగాల కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సీతానాగారం గ్రామానికి చెందిన పొనక వీరస్వామిలు ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఈసం మల్లిఖార్జున్, కార్యదర్శిగా తురస నరేష్‌లను నియమించడం జరిగిందని, పూర్తి కార్యవర్గ నియామకాన్ని గ్రామాల వారీగా చర్చించి త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. నూతన కార్యవర్గం మండలంలో తుడుందెబ్బ బలోపేతానికి కృషి చేయాలని, ఆదివాసీ హక్కులు, చట్టాల అమలు కొరకు పాటు పడాలని కోరారు. మండలంలోని ప్రతి ఆదివాసీ గ్రామం తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి, విద్య, ఉద్యోగ, ఉపాధిచట్టాల అమలు గురించి వివరిస్తూ ఆదివాసీలకు అవగాహన కలిగించాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన రెంటాల రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను గూడూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు పరామర్శించి బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు వెంట మాలమహానాడు నాయకులు చీదరు వెంకన్న, నీలం సతీష్, బత్తుల యాదగిరి, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 30 వరకు ఓపెన్‌స్కూల్ ఫీజు గడువు

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం పొందడానికి ఈనెల 30 వరకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశాన్ని పొడిగించిందని గూడూరు బాలుర ఉన్నతపాఠశాల హెచ్‌ఎం చీర భిక్షపతి తెలిపారు. ఓపెన్ స్కూళ్లలో ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ చదివేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జాతీయ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల సాయంతో ఉద్యోగాలు పొందవచ్చని అయన తెలిపారు. ఫీజు చెల్లింపు గడువు పెంపు అవకాశాన్ని ఓపెన్ స్కూల్ ధరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా భాధ్యతలు చేపట్టిన చంద్రమోహన్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, మండలంలోని తీగలవేణి ఎంపిటిసి వేం వాసుదేవరెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఎంపిటిసిలు ఆయా ప్రాంతాల పోలీసులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తారని ఈ సందర్భంగా ఎస్పీకి విన్నవించినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు.






## మల్లేషంకు బహుజన సాహిత్య నేషనల్ అవార్డు

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త**



మండలంలోని కల్వల గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు మాచర్ల మల్లేషంను బహుజన సాహిత్య అకాడమి నేషనల్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా సాహిత్య అకాడమి అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లా డుతూ కష్ట తరమైన బొగ్గుగనిలో పనిచేస్తూ తనలోని సాహిత్యాభిలాషను కాపాడుకుంటూ పద్యాలు పాడడం, వ్రాయడం గొప్ప విషయమన్నారు. అక్టోబర్ 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డును మల్లేషం అందుకో నున్నట్లు తెలిపారు. మరింతగా సాహిత్య రంగంలో కృషిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

డిఆర్‌డిఎ (ఈజియంయం సెర్ప్) ఆధ్వర్యంలో జిల్లాలోని తొర్రూరులో ఈనెల 25న నిర్వహించనున్న జాబ్‌మేళాను గూడూరు మండలంలోని యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం రవీందర్ కోరారు. పదవ తరగతి ఆపైన విద్యనభ్యసించిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న యువతీ యువకులు ఈ మేళాలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ జాబ్ మేళాలకు సుమారు 80 కంపెనీల వారు వివిధ ఉద్యోగాల ఖాళీలతో హాజరవుతున్నారన్నారు. జాబ్‌మేళాలో పాల్గొని ఉపాధి అవకాశాలు పొందాలని ఎపిఎం కోరారు.

## తపాలా కార్యాలయాల సేవలు వినియోగించుకోవాలి

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పొదుపు పథకాలను ఉపయోగిం చుకునే విధంగా తపాలా కార్యాలయాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట పోస్టల్ సబ డివిజనల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రమేష్ కోరారు. డాక్ కమ్యూనిటీ డెవల ప్మెంట్ కార్య క్రమంలో భాగంగా మండలంలోని తీగలవేణి గ్రామంలోని గ్రామ పంచాయతి కార్యాలయంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు భద్రతతో కూడిన పొదుపు పథకాలు, బీమా పథకాలు తపాలా కార్యాలయం ద్వారా అందు బాటులోకి వచ్చాయన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు, గీతా కార్మికులు, హమాలీ వర్కర్లు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపా రులు ఎవరైనా కూడా పథకాలను ఉపయోగించుకొని లబ్ది పొంద వచ్చున్నారు. ఈ అవగాహన సదస్సులో సర్పంచ్ వేం శైలజ, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, ఎస్పిఎం రాములు, బిపిఎం సుమన్, ఎంఓ, బిపిఎంలు మల్లయ్య, శ్రీనివాస రెడ్డి, వెంకటరమణ, సుధాకర్, రజిత, ఫరీనా, సతీష్ పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులు

**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండల ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగ పాపయ్య ఆధ్వర్యంలో మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులు అందజేసారు. త్వరలో జరగనున్న స్కూల్‌గేమ్ ఫెడరేషన్ జోనల్ క్రీడోత్సవాల నేపథ్యంలో పిడిలు, పిఇటిలకు ఈ టీ షర్టులు తన స్వంత ఖర్చులతో పాపయ్య పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, నిర్మల, లక్ష్మి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు రేగ పాపయ్యను సన్మానించారు.

# గ్రామాలకు ధీటుగా గిరిజన తండాల అభివృద్ధి

## ఒక్కో తండాకు రూ.కోటితో అభివృద్ధి

## కాంగ్రెస్ వచ్చేది లేదు... ఇచ్చేది లేదు..!

## తండాబాటలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దేవరుప్పుల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణకు ముందు తల్లడిల్లిన తండాలు అతరువాత గ్రామాలకు ధీటుగా తండాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దేవరుప్పుల మండలంలో శనివారం మంత్రి దయాకర్‌రావు తండాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపనలు, సీసీరోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా కొన్ని బీటీరోడ్లకు మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం మండలంలో తండాబాట నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని దుబ్బతండా, లకావత్ తూర్పుతండా, దేవునిగుట్టతండా, పొట్టిగుట్ట తండా, లక్ష్మణ్‌తండా, సీత్య తండా, పడమటి తండా, లకావత్ తండాలలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ఆయా తండాల్లో జరిగిన సభలలో మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణకు ముందు తండాలు కనీస మౌళిక వసతులు లేక తల్లడిల్లేవని, గిరిజనులు ఇబ్బందులు పడేవారని, కేసీఆర్ సీఎం అయ్యాక తండాలకు మహర్దశ వచ్చిందని, ప్రతీతండాను గ్రామపంచాయతీగా సీఎం కేసీఆర్ మార్చారని, ఈసందర్భంగా 3,146తండాలను జీపీలుగా మార్చి గ్రామాలకు ధీటుగా గిరిజన తండాల అభివృద్ధి పరిచిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదన్నారు. ఒక్కో తండాకు రూ.ఒకకోటి తో అభివృద్ధి జరిగిందని, ఇంకా కోట్లాదిరూపాయల సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రతీ తండాకు నూతన జీపీ భవనం ఏర్పాటు అవుతుందన్నారు. కాంగ్రెస్ వల్లే కష్టాలు వచ్చాయని అందుకే ప్రజలు కాంగ్రెస్‌కుచరమగీతం పాడారని, ఇంకా కాంగ్రెస్ వచ్చేది లేదు ఇచ్చేది లేదన్నారు. ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ ది ఐతే ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నదని తండాలకు వచ్చే ఆ పార్టీనాయకులను తరిమికొట్టాలన్నారు. గిరిజనుల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని గిరిజనులకు తెలిపారు. ఈసందర్భంగా మంత్రికి తండావాసులు ప్రత్యేకించి మహిళలు సాంప్రదాయ పద్ధతుల్లో డప్పుచప్పుళ్లతో, నృత్యాలతో ఎదురెళ్లి కుంకుమతిలకం దిద్ది ఎడ్లబండిపై ఊరేగిస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఎడ్లబండి ఎక్కి తండాల్లో మంత్రి పర్యటించారు. తండాబాట అభివృద్ధి కార్యక్రమాలో అడిషనల్ కలెక్టర్ సుహాసిని, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌రావు, జిల్లానాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేశం, చింత రవి, హనుమంతు, రాంసింగ్, కొల్లూరి సోమన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన ధరావత్‌తండా గ్రామ కాంగ్రెస్‌నాయకులు..:

దేవరుప్పుల మండలం ధరావత్ తండా గ్రామ కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు అంగోతు రాజు, మాజీ వార్డుసభ్యులు అంగోతు రమేష్, యాకన్న, అశోక్, నవీన్, సుధాకర్, శ్రీను, దేవేందర్, రవీందర్, రాందాస్ తదితరులు మంత్రి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





# మీ అందరి భద్రతే మా లక్ష్యం

## ప్రయాణికుల, మహిళ భద్రత కొరకు అభయ అప్లికేషన్

## జిల్లా ఎస్పి చంద్రమోహన్



బయ్యారం, సెప్టెంబర్23, ప్రభాతవార్త మీ అందరి భద్రతే మా లక్ష్యం అని మహిళలకు అండగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ భరోసా కల్పిస్తుందని జిల్లా ఎస్పి చంద్రమోహన్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని కొందండరాం ఫంక్షన్‌హాల్లో మహిళలకు అత్యవసర సమయాల్లో రాత్రిపూట, పగటిపూట ఆటోలు, క్యాబ్‌లలో ప్రయాణించేవారి భద్రతకు భరోసా కల్పించే విధంగా అభయ మోబైల్ అప్లికేషన్‌ను ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ పరిధిలోని ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా పూర్తి రక్షణతో ప్రయాణించేందుకు ఈ యాప్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆపద సమయంలో అభయ్ యాప్‌ను సద్వినియోగం చేసుకొని జరుగబోయే ప్రమాధాలు నివారించొచ్చన్నారు. ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందన్నారు. ప్రయాణికులను ఆటోడ్రైవర్లు తప్పుదోవ పట్టించినా, మార్గం మళ్లించినా, అసభ్యంగా ప్రవర్తించినా, మద్యం త్రాగి వాహనం నడిపినా, నిబందనలకు విరుద్దంగా ఎక్కువమందిని ఎక్కించుకున్నా, రాష్ డ్రైవింగ్ చేసినా వెంటనే మీ మోబైల్ ఫోన్‌లో అభయ్ అప్లికేషన్ ఓపెన్ చేసి ఆయా వాహనాల్లో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయాలన్నారు. వెంటనే మీ లోకేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరుతుందని తద్వారా పోలీస్ సిబ్బంది మీ వాహనాన్ని ట్రెస్ చేసి దగ్గరల్లోని పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తారన్నారని వారు అక్కడకు చేరుకొని ఆకతాయిల పనిపడుతారన్నారు. ఆటో నంబర్‌తో పాటు వాహన చోదకునికి సంబందించిన పూర్తి వివరాలను అనుసందానించి క్యూఆర్ కోడ్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చెన్నయ్య, డిఎస్పి టి.సత్యనారాయణ, సిఐ బాబురావు, రూరల్ సిఐ రమేష్, గూడూరు సిఐ ఫణీందర్, దోర్నకల్ సిఐ ఉపేందర్, బయ్యారం, గార్ల ఎస్సైలు ఉపేందర్, వెంకన్న, జిల్లా పోలీస్ సిబ్బంది, రెండు మండలాల మహిళ సంఘాలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హన్మకొండ,ప్రభాతవార్త అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టర్ మీటింగ్ హాల్‌లో సీసీ రంగనాథ్, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య,మున్సిపల్ కమిషనర్ రిజవాన్ బాషాలు, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన ఓటు హక్కు ను ప్రతి ఒక్కరూవినియోగించుకొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు.ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు అనేక మార్పులు చేపడుతూ వివిధ రకాల సదుపాయాలను అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లుప్రలోభాలకు గురికాకుండా మద్యం, డబ్బు బహుమతులు పంపిణీపై గట్టి నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈ దఫా ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు. సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ అశ్వినితనజీ వాకాడే, డీసీపి బారి, హన్మకొండ డిఆర్వో గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

మహబూబాబాద్, సెప్టెంబర్23, ప్రభాతవార్త ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జిల్లా ఎస్పి చంద్రమోహన్‌తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు నిర్మాణాలు చేపట్టేందుకు అంచనా వేసి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. మోడల్ పోలింగ్‌స్టేషన్‌లను, పిడబ్ల్యూడి ఓటర్లు ఎక్కువగా ఉన్న పోలింగ్‌స్టేషన్‌లో 18సంవత్సరాలు కలిగిన యువత ఎక్కువగా ఉన్న పోలింగ్ స్టేషన్‌లను గుర్తించాలన్నారు. అదేవిధంగా ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బందికి కావాల్సిన వాహనాలను సమకూర్చాలన్నారు. దోర్నకల్‌కు మరిపెడలో ఉన్న అగస్టీన్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీకై డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, మహబూబాబాద్‌లో టి.ఎస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. ఎంసిఎంసి టీంను సిద్ధం చేయాలని డిపిఆర్ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహశీల్దార్లు ఇమ్మానియేల్, సైదులు, పవన్, ఈడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్‌ఓస్,ఈఆర్‌ఓస్, ఏసీపీలు, ఎన్నికల విభాగ సిబ్బంది, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఎన్నికల నిర్వహణ కు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి మూడు నియోజకవర్గాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టుల నిర్వహణ, సీసీకెమెరాల కవరేజ్ ఏర్పాటు, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలలో పోలీసు సిబ్బంది ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాన్‌పవర్, వెహికిల్స్, మెటీరియల్ తదితర సౌకర్యాలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫామ్ 6, 7లను పూర్తిచేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పోలీస్, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్ఓలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, మురళీకృష్ణ, రామ్మూర్తి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, వర్ధన్నపేట ఏసీపీ రఘుచంద్ర, ఎన్నికల నోడల్ అధికారులు వినోద్‌కుమార్, ఇస్మాయిల్, రాము, రంగాచారి, శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఏతేశామ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.